PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 08.02.2013, శుక్రవారం    సంపుటి : 32  సంచిక : 36    పేజీలు : 12,  వెల : ₹ 4







# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి    సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com







# ఎన్నికలు @ 2013

## • ముందస్తు ఎన్నికలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న కాంగ్రెస్ అధిష్టానం
## • ప్రధాని పదవి కోసం ఉత్సాహపడుతున్న నాయక గణం
## • అభ్యర్థి ఎంపికపై ఎన్డీఏలో చెలరేగుతున్న అంతర్మథనం


జాతీయస్థాయిలో రాజకీయాలు చిందరవందర... అందుకే అందరికీ ముందస్తు ఎన్నికల తొందర. నేను ఎలాగూ ప్రధానిని కాలేక పోయాను. నేను ప్రధాని కావాల్సిన సమయానికి రాష్ట్రపతిగా అబ్దుల్‌కలాం వుండడం నా దరిద్రం. ఆయనే గనుక ఆరోజు రాజ్యాంగ పరంగా వి'దేశీ' అభ్యంతరాలను లేవనెత్తకపోయుంటే ఈ దేశానికి ఈరోజు నేను ప్రధానిని... ఏం చేద్దాం... ఆ పదవిని వదులుకున్నందుకు 'త్యాగమయి' అవార్డు అన్నా దక్కింది. అలాంటి అవకాశం నా కొడుకు రాహుల్‌కు వస్తుందో లేదో... 'అధికారం' అనే విషామృతం తాగే సువర్ణావకాశం ఈ దేశం ఇస్తుందో లేదోనని కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి తొందర. వీలైనంత తొందరగా ప్రధాని కుర్చీలో పుత్రరత్నాన్ని చూసి మురిసిపోవాలనేది ఆమె ఆశ.

ముఖ్యమంత్రి కుర్చీలో మూడుసార్లు కూర్చునే సరికే... గుజరాత్ ప్రజలు పదేపదే గెలిపిస్తుండేసరికే సీఎం కుర్చీ మీదే వెగటుపుట్టిందో ఏమో... ఈ దేశానికి అర్జంట్‌గా ప్రధానినైపోవాలని నరేంద్ర మోడీకి తొందర. అందుకే గుజరాత్ రాజకీయాలను తగ్గించి దేశ సమగ్రత, సత్వర అభివృద్ధి గురించే ఎక్కువగా మాట్లాడేస్తున్నాడు.

'ఉందిలే మంచికాలం ముందు ముందునా' అని పాడుకుంటూ, 6సీట్లున్న దేవేగౌడ దేశానికి ప్రధానికాగా లేనిది, నేనెందుకు ప్రధాని కాకూడదని బేరీజు వేసుకుంటూ కలిసొచ్చే కాలం చాలా తొందరగా రావాలని ఎదురుచూస్తున్న ఆశాజీవి సమాజ్‌వాదీ అధినేత ములాయంసింగ్ యాదవ్. ఈయనకూ వెంటనే ప్రధాని కావాలనే తొందర.

అదృష్టం, అవకాశం కలిసొచ్చి కాలింగ్‌బెల్ కొట్టి ప్రధానిపీఠం మిమ్మల్ని పిలుస్తుంది రండి, కదిలిరండి, పరుగులు తీస్తూ రండి అని పిలిస్తే పరుగెత్తడానికి అద్వానీ, సుష్మాస్వరాజ్, మాయావతి, జయలలిత, నితీష్‌కుమార్ వంటి ఉద్దండులూ రెడీగా వున్నారు. మరి వీళ్లంతా ప్రధానులయ్యే సీన్ రావాలంటే ఏం జరగాలి? అత్యంత త్వరగా ఎన్నికలు రావాలి. అదే ఇప్పుడు జరగబోతుంది. ఎవరి ఆశలు పండాలన్నా, ఎవరి కలలు నెరవేరాలన్నా వెంటనే లోక్‌సభకు ముందస్తు ఎన్నికలు (మిగతా 5వ పేజీలో)

'ఆనం' వారసులెవరు...? 3లో
గండిపాళెం నీళ్ళలో "మేకపాటి" పరువు 3లో
బంగారు బాతుగా కృష్ణపట్నం 7లో
సహకార సమరంలో "అధికార" జోరు 12లో



PDF Compressor Free Version





# ధర్మాన్ని ప్రబోధించి... నీతిని ప్రేరేపించి...

## స్వామి పరిపూర్ణానంద సరస్వతి ప్రవచనాలకు మైమరచిన భక్తజనం

దేశం కోసం యువత పాటుపడాలని, దేశభక్తితో పాటు దేశ చరిత్రను తెలుసుకోవాలని కాకినాడ శ్రీ పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ పరిపూర్ణానంద సరస్వతి స్వామి తెలిపారు. నెల్లూరు వీఆర్ కళాశాల మైదానంలో గత నెల 28వతేదీ నుండి ఈ నెల 4వ తేదీ సోమవారం వరకు 85వ గీతాజ్ఞాన యజ్ఞం 12వ అధ్యాయం భక్తియోగం అంశంపై ప్రవచించారు. స్వామీజీ ప్రవచనాలు వినేందుకు నగరంలోని వేలాదిమంది భక్తులు హాజరయ్యారు. అందరు స్వామీజీలులాగా కాకుండా పరిపూర్ణానందస్వామి ఈ తొమ్మిది రోజుల్లో ఆలయాలు, విద్యాలయాలను సందర్శించారు. అవసరమైన ప్రదేశంలో అనుగ్రహభాషం చేశారు. కాలికి మొక్కితే వెయ్యి, ప్రసాదం అందుకుంటే ఐదు వందలు, దీవిస్తే రెండువేలు వసూలుచేసే కొంతమంది స్వాముల్లా కాకుండా నగరంలో అన్ని ప్రదేశాలు సందర్శించి భక్తులను దీవించి, హిందూధర్మ పరిరక్షణ కోసం ధర్మసూత్రాలను బోధించారు.

చివరిరోజు స్వామీజీ కోరిక మేరకు అతిథిగా పాల్గొన్న గజల్ శ్రీనివాస్ ఆలపించిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. కన్నతల్లిని, ఉన్న ఊరిని ఊపిరి వున్నంతవరకు మరచిపోకూడదని, అమ్మ ఒక వైపు దేవతలంతా మరోవైపు అంటూ పాడిన పాటలు, కన్నకొడుకుకు తన ఒక కన్ను ఇచ్చి కొడుకుచేత ఒంటి కన్ను దానివంటూ ఛీత్కారం చవిచూసిన తల్లి ఆవేదన గురించి చెప్పిన కథలు ఆహూతులను కంట తడిపెట్టించాయి. ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామీజీ అపర వివేకానందుడని, హైందవ ధర్మాన్ని జాతిసమైక్యతకు స్వామీజీ చేసే సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాబోలు రామసుబ్బయ్య, కోమలా ప్రసాద్, యాదాల నందకిషోర్, నలుబోలు బలరామయ్యనాయుడు, గుండాల గురవయ్య, వీరిశెట్టి హాజరత్ బాబు, రైతుడిపో సుధాకర్, నగర ప్రముఖులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. సభాకార్యక్రమ సరళిని సహస్రసభా సింహం బి.వి.నరసింహం నిర్వహించారు.



స్వామి పరిపూర్ణానంద సరస్వతి నెల్లూరు జూబ్లీ ఆసుపత్రిలో 1972 సంవత్సరం నవంబర్ 1వ తేదీన మీనాక్షి, బాలచందర్ పుణ్యదంపతులకు జన్మించారు. స్థానిక రామలింగాపురంలో ఉండేవారు. స్వామీజీ తల్లిదండ్రులు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా గౌరి కేఫ్ అనే హోటల్‌ను నడుపుతుండేవారు. స్వామీజీ వి.ఆర్. ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి మధ్యలోనే తన తల్లి కోరిక మేరకు బెంగుళూరులో ఉన్న వేదపాఠశాలలో చేరి వేదం నేర్చుకున్నారు. 16వ ఏట ఋషికేష్‌లో గంగానది ఒడ్డున జపం, సాధన, సంస్కృతం అభ్యసించారు. శ్రీ దయానంద సరస్వతి స్వామి వద్ద మెటాలజీలో శిక్షణ పొందారు. 18వ ఏట కోయంబత్తూరులో దయానంద సరస్వతి గురుకులంలో శిక్షణ ఇచ్చారు. భగవద్గీత, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, భారతీయ వాఙ్మయాలపై, సంస్కృతం, వ్యాకరణశాస్త్రాన్ని, ఆదిశంకరుని ప్రాకారగ్రంథాలను అధ్యయనం చేశారు. విశాఖపట్నంలో భారతీయ వాఙ్మయాలు, హిందూ ధర్మాన్ని ప్రభోదించారు. తన 27వ ఏట కాకినాడలో శ్రీ పీఠాన్ని స్థాపించారు. ప్రజల్లో సామాజిక స్పృహను మేల్కొలపడమే శ్రీ పీఠం లక్ష్యం. 24 సంవత్సరాల తర్వాత శ్రీ స్వామీజీ నెల్లూరును సందర్శించారు. 40ఏండ్ల వయస్సులో స్వామి వివేకానంద స్ఫూర్తితో భగవద్గీత సారాంశాన్ని ప్రజలకు ప్రభోదించారు.

### రూ.25వేలు విరాళం

నగరంలోని జివిఆర్ఆర్ కళాశాలకు స్వామీజీ 25వేల రూపాయలు విరాళాన్ని కళాశాల యాజమాన్యానికి అందజేశారు. కళాశాల దత్తతకు వదాన్యులు ముందుకు రావాలని కోరారు. ప్రముఖదాతలు ఆల్తూరు ఆదినారాయణరెడ్డి దంపతులు స్వామీజీకి మరకత శివలింగం, నంది, సాలెగ్రామాలను బహుమతిగా అందించారు.

## విద్యార్థులు.. ఉపాధ్యాయులు కోసం.. 82ఏళ్ళ వయసులో

# జెట్టి కమలమ్మ రచనలు

**అమెరికాలో స్థిరపడినా భారతదేశంపై వున్న మమకారంతో తనవూరిపై వున్న ప్రేమతో విద్యార్థులకు ఏదో చేయాలనే తపనతో, వారు విజ్ఞానం పెంపొందించుకునేందుకు స్వర్గీయ డాక్టర్ జెట్టి దశరథ రామిరెడ్డి సతీమణి శ్రీమతి జెట్టి(ఎ) కమలమ్మ(82) తనవంతు కృషిచేస్తున్నారు.**



నెల్లూరు నగరంలోని బాలాజీనగర్ లక్ష్మిబోర్డు సెంటర్ సాయికృష్ణా రెసిడెన్సీలో ఆమె నివాసముంటున్నారు. శ్రీమతి కమలమ్మకు నలుగురు సంతానం. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు అమెరికాలో డాక్టర్లుగా పని చేస్తున్నారు. మరొక కుమారుడు చెన్నై ఐఐటీలో ఇంజనీర్‌గా పనిచేసి రిటైరయ్యారు. శ్రీమతి కమల మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ డిగ్రీ చేశారు. 1954-60లో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పిడబ్ల్యూడి)లో పనిచేశారు. అప్పట్లో భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కాకినాడలో స్థాపించిన ఉమెన్స్ పాలిటెక్నిక్‌కు కమలను ప్రిన్సిపల్‌గా పిడబ్ల్యూడి నుండి బదిలీ చేశారు. ఆ తర్వాత బదిలీపై కొన్ని ప్రాంతాల్లో ప్రిన్సిపల్‌గానూ నెల్లూరు పాలిటెక్నిక్ కళాశాలకు ప్రిన్సిపల్‌గాను పనిచేశారు. తన 35 సంవత్సరాల ప్రభుత్వ సర్వీసులో టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేశారు. ఆమె పాలిటెక్నిక్ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న కాలంలో వాటర్‌సప్లై, బిల్డింగ్ మెటీరియల్స్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌లపై 12 పుస్తకాలు రచించారు. అప్పట్లో జెట్టి కమల భర్త దశరథరామిరెడ్డి డా॥రామచంద్రారెడ్డి ఆసుపత్రిలో డాక్టర్‌గా పనిచేసేవారు. వారు ముత్తుకూరురోడ్డు అపోలో ఆసుపత్రి ఎదురుగా జెట్టి దశరథరామిరెడ్డి ఆదర్శ పాఠశాలను స్థాపించారు. ఇప్పటికి ఆ పాఠశాల నడుస్తున్నది. 82సంవత్సరాల ప్రాయంలో ఇంకా సమాజానికి ఏదో చేయాలనే తపనతో ప్రస్తుతం జిల్లాలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులు ఆంగ్ల భాషను సులభమైన పద్ధతిలో నేర్చుకునేందుకు విశేషకృషి చేస్తున్నారు కమలమ్మ. ఈ నేపథ్యంలో విద్యార్థుల కోసం "ఐ కెన్‌రీడ్ బై మై సెల్ఫ్" (నేను స్వంతంగా చదవగలను)ను 5లెవల్స్‌లో 25పుస్తకాలను రచించారు. ఉపాధ్యాయుల కోసం "లెర్న్ టు స్పీక్ ఇంగ్లీష్" అనే పుస్తకం, దీనికి సంబంధించి సులభ శైలిలో ఇంగ్లీషు నేర్చుకునేందుకు సిడిని తయారు చేసారు. ఈ పుస్తకాలను, సిడీలను జిల్లాలో 300 పాఠశాలలకు పంపిణీ చేసేందుకు సిద్ధంచేశారు. ఈ పుస్తకాల ప్రచురణకు కస్తూరిదేవి గ్రూఫ్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జె.వి.రెడ్డి, విఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ పుట్టంరెడ్డి రామచంద్రారెడ్డి, డా॥పావులూరి నవీన్ (యుయస్ఎ) శ్రీమతి గుండవనేని సునంద(యుఎస్ఎ) సహాయ సహకారాలు అందించారు. విద్యార్థులు కేవలం ఒక్క పాఠ్య పుస్తకంపై ఆధారపడకుండా అన్ని పుస్తకాలను చదవాలని, చదువుతూ వుండాలని, అప్పుడే విద్యార్థులకు విజ్ఞానం, భాషా పరిజ్ఞానం, తెలివి పెంపొందుతుందని జిల్లాలో ఎక్కువస్థాయిలో లైబ్రరీలు ఏర్పాటుచేయాల్సిన అవసరముందని అంటారు శ్రీమతి జెట్టి కమలమ్మ.

### 12న పుస్తకావిష్కరణ

నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో ఈనెల 12వతేదీన శ్రీమతి జెట్టి కమల సులభ పద్ధతిలో తెలుగు ఇంగ్లీషు కలయికలో రచించిన "ఐకెన్ రీడ్‌బై మై సెల్ఫ్", "లెర్న్ టు స్పీక్ ఇంగ్లీషు" పుస్తకాలను జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, ఆవిష్కరిస్తారు. సభాధ్యక్షులుగా జిల్లా విద్యాశాఖాధికారి మువ్వా రామలింగం వ్యవహరిస్తారు. ముఖ్యఅతిథులుగా జె.వి.రెడ్డి, పుట్టంరెడ్డి రామచంద్రారెడ్డిలు పాల్గొంటారు.

# దాతలు ఆదర్శప్రాయులు



అంధవిద్యార్థులకు దుస్తులు పంపిణీచేస్తున్న మంత్రి ఆనం

నెల్లూరులోని సంతపేటలో ఉన్న అరటికందప్ప మేస్త్రీ సత్రం దాత కందప్ప మేస్త్రీ జయంతి వేడుకలు సోమవారం జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆనాటి దాతలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలన్నారు. దాతలు ఆదర్శప్రాయులని, అప్పటి రోజుల్లో దూరప్రాంతాల నుంచి కన్నెకల ఆసుపత్రికి కాన్పుకు వచ్చే మహిళల బంధువులు విడిదిచేసేందుకు ఇక్కడ గదులు నిర్మించి ఉచితంగా ఇచ్చారన్నారు. ప్రస్తుతం దేవాదాయశాఖ పరిధిలో ఉన్నందున స్వల్పరుసుముతో ఇక్కడ గదులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతకు ముందు మంత్రి దర్గామిట్టలోని విశ్వభారతి అంధుల పాఠశాలలో అంధ విద్యార్థులకు యూనిఫారం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, దేవాదాయ, ధర్మదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ ఎన్.యానాదిశెట్టి, ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, సూపరింటెండెంట్ సుధాకర్, సత్రం కార్యనిర్వహణాధికారి మధుసూదన్‌రావు వివిధ ఆలయాల ఇ.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# 'సరస్వతినిధి'కి యం.జి.బ్రదర్స్ లక్ష్మీకటాక్షం



జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్‌కు విరాళం చెక్కును అందజేస్తున్న యం.ఆర్.గంగాధర్

పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ ప్రవేశపెట్టిన సరస్వతినిధికి నెల్లూరులోని యం.జి.బ్రదర్స్ ఆటోమొబైల్స్ అధినేత యం.ఆర్.గంగాధర్ లక్షరూపాయలను విరాళంగా అందజేశారు. బుధవారం కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ శ్రీధర్‌ను కలిసి ఆయన ఈ విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో జాయింట్‌కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, డిఆర్ఓ బి.రామిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతినిధికి భూరి విరాళం అందించిన గంగాధర్‌ను కలెక్టర్ అభినందించారు. గతంలో కూడా ఎన్నో సేవా, మానవతా కార్యక్రమాలకు గంగాధర్ పెద్దమొత్తాలలోనే విరాళాలు ఇచ్చి వుండడం విశేషం.

PDF Compressor Free Version



## ఆనంకు వ్యతిరేకంగా...

# ఏకమైన నేతలు









జిల్లా కాంగ్రెస్‌పార్టీ అంటే ఆనం కుటుంబం అనే వాతావరణం ఏర్పడ్డ తరుణంలో వారి ఆధిపత్యపోకడలకు తెరదించాలనే దిశగా మిగిలిన కాంగ్రెస్ నాయకులు ఏకమయ్యారు. ఆనం వ్యతిరేక వర్గీయులకు ఇప్పుడు డీసీసీబీ బ్యాంకు రూపంలో మంచి అవకాశం చిక్కినట్లయ్యింది.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మెన్ వివాదం అధికార కాంగ్రెస్ పార్టీలో వర్గ చిచ్చును రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మెన్ పదవికి ఆనం వర్గం మెట్టుకూరు ధనుంజయరెడ్డిని ప్రతిపాదించింది. అయితే బ్యాంకు ఛైర్మెన్ అభ్యర్థిగా ఆయనను పెడుతున్నట్లు ముఖ్యమంత్రికి గాని, పీసీసీ అధ్యక్షుడికి గాని, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పితాని సత్యనారాయణకు గాని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలుపలేదు. జిల్లాలోని మిగిలిన కాంగ్రెస్ నాయకులైన ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నేదురుమల్లి రాజ్యలక్ష్మి, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వంటి వారితో కూడా బ్యాంకు ఛైర్మెన్ అభ్యర్థిగా మెట్టుకూరు విషయమై చర్చించలేదు.

దీనిని మనసులో పెట్టుకున్న ఆనం వ్యతిరేక నాయకులు సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రతిపాదించిన సుమంత్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలంగా ప్రతిపాదిస్తున్నారు. బ్యాంకు ఛైర్మెన్ రేసులో కాంగ్రెస్‌లోని రెండు వర్గాల మధ్యే పోటీ జరిగితే తదనుగుణంగా సుమంత్‌రెడ్డి తగిన వాతావరణం ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తుంది. ధనుంజయరెడ్డి కేవలం కాంగ్రెస్ అభ్యర్థుల మీదనే దృష్టిపెట్టి, వారికే ఆర్థికసహకారం అందిస్తే, సుమంత్‌రెడ్డి ఇంకో అడుగు ముందుకేసి కొన్ని స్థానాలలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులకు సైతం ఆర్థికసహకారం అందించాడని సమాచారం. ఎవరికీ చెప్పకుండా బ్యాంకు ఛైర్మెన్‌గా ధనుంజయరెడ్డిని ప్రకటించడం, మిగిలినవాళ్లు ప్రత్యామ్నాయంగా సుమంత్‌రెడ్డిని బలపరుస్తుండడంతో పరిస్థితులను గమనించిన (మిగతా 5వ పేజీలో)

## వారసులెవరు...

# తమ్ముడా? తనయులా?









"రాజకీయాలలో పోరాడిపోరాడి అలసి పోయాను... ఇక నాకు వయసు కూడా సహకరించకపోవచ్చు... కాబట్టి నా తర్వాత నా తమ్ముళ్లే నా రాజకీయ వారసులు"... చాలా సందర్భాల్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి చెప్పిన మాట ఇది.

రాజకీయాలలో ఏ నాయకుడైనా వారసత్వ రాజకీయాలకొచ్చినప్పుడు కొడుకులకే పెద్దపీట వేస్తారు గాని తమ్ముళ్ల గురించి పట్టించుకోరు. కాని వివేకా మాత్రం మొదటి నుండి తమ్ముళ్లకే మొదటి ప్రాధాన్యతనిస్తూ వచ్చారు. మీ తర్వాత మీ కొడుకులను రంగంలోకి దించుతారా అని ఎవరైనా అడిగినప్పుడు కూడా... ఇప్పటిదాకా మా పల్లకీని మా తమ్ముళ్లు మోసారు... మా తర్వాత పల్లకీ ఎక్కే అవకాశం మా తమ్ముళ్లకే... మా తమ్ముళ్ల తర్వాతే మా కొడుకులు అని వివేకా సమాధానం చెప్పిన సందర్భాలు వున్నాయి.

2009 ఎన్నికలప్పుడే వివేకా బాగా అలసిపోయాడు. సినిమాయాక్టర్ లాగా ఎంత మేకప్ వేసుకుని తిరిగినా పెరిగే వయసు ఆగదుగా! అలాగే ఆయనకు వయసు పైబడింది. ఆరోగ్యపరంగా కూడా సమస్యలు తలెత్తుతుండడంతో... వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఆయన పోటీ చేయకపోవచ్చు. కాబట్టి ఆయన రాజకీయ వారసుడిగా తమ్ముళ్లను దించుతారా? కొడుకులను దించుతారా? అనే సందేహాలెన్నో తలెత్తుతున్నాయి.

ఒక తమ్ముడు ఆనం జయకుమార్‌రెడ్డి ఆయనతో విభేదించి దూరంగా వుంటున్నాడు. చివరి తమ్ముడు ఆనం విజయకుమార్‌రెడ్డి మాత్రం వివేకానే అంటిపెట్టుకుని వున్నాడు. విజయకుమార్‌రెడ్డిని రాజకీయంగా ఎదిగేలా చేయాలనే కోరిక వివేకాలో వుంది. అందుకు తగిన గ్రౌండ్‌ను కూడా ఆయన ఏర్పాటు చేసాడు. నెల్లూరురూరల్‌లో తన తర్వాత తనంతటి నాయకుడిగా విజయకుమార్‌రెడ్డిని (మిగతా 5వ పేజీలో)





అటు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఇటు మేకపాటి సోదరులకు సవాల్‌గా నిలిచిన మర్రిపాడు మండలంలోని బూదవాడ, భీమవరం సహకార సంఘాలలో కాంగ్రెస్ విజయబావుటా ఎగురవేసింది. దీంతో మేకపాటి సోదరుల పరువు గండిపాళెం ప్రాజెక్ట్‌లో కలిసినట్లయ్యింది. మేకపాటి సొంత మండలమైన మర్రిపాడులోని రెండు సొసైటీలూ కాంగ్రెస్‌కు దక్కడంతో మేకపాటి నాయకత్వ సమర్థతపై సందేహాలు నెలకొంటున్నాయి.

# పరువు గండిపాళెం నీళ్ళలో కలిసింది

సహకార ఎన్నికలలో అధికారయంత్రాంగమంతా అధికారపార్టీకే సహకరించినప్పటికి చాలాచోట్ల వైయస్సార్సీపీ చిన్న నాయకులు సైతం గట్టిగా పోరాడారు. అధికారపార్టీ ఎంతగా అక్రమాలకు పాల్పడ్డా ఎదిరించి నిలిచి కొన్నిచోట్ల గెలిచారు. కాని మేకపాటి సోదరులకు ఈ రెండు సొసైటీలను సొంతం చేసుకునే అవకాశం వున్నప్పటికి నిర్లక్ష్యం మూలంగా చేజార్చుకున్నారు.

ఈ రెండు సొసైటీలు మంత్రి ఆనం ప్రాతినిధ్యం వహిస్తున్న ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోకే వస్తాయి. అదే సమయంలో మేకపాటి సోదరులకు మర్రిపాడు సొంతమండలం. కాబట్టి మంత్రి ఈ రెండు సొసైటీలను ఛాలెంజ్‌గా తీసుకున్నాడు. దానికి తగ్గట్టే కాంగ్రెస్ లీడర్లను, కేడర్‌ను అప్రమత్తం చేసాడు. అధికారంతో అధికారులను దారికి తెచ్చుకున్నాడు. భీమవరం, బూదవాడ సొసైటీలలో భారీగా ఓట్లు చేర్పించారు. మండలస్థాయిలో కాంగ్రెస్ నాయకులను పూర్తిగా రంగంలోకి దించారు. ఈ స్థాయిలో మేకపాటి సోదరులు పని చేయలేకపోయారు. పెయిడ్ సెక్రటరీలు తమ అనుచరులైనప్పటికి కూడా ఓట్లను చేర్పించుకోవడంలో వాళ్లు విఫలమయ్యారు. ఫలితంగా ఈ రెండు సొసైటీలలోనూ ఘోర పరాజయాన్ని వాళ్లు చవిచూడాల్సి వచ్చింది.

భీమవరం సొసైటీలో 13సెగ్మెంట్లకు గాను 5సెగ్మెంట్లు, బూదవాడ సొసైటీలో 13 సెగ్మెంట్లకు గాను మూడు సెగ్మెంట్లు మాత్రమే వైయస్సార్సీపీకి దక్కాయి. మేకపాటి సోదరులు ఓట్ల చేర్పులప్పుడే శ్రద్ధగా పనిచేసి నాలుగు రూపాయలు ఖర్చుపెట్టి వుంటే రెండు సొసైటీలలో ఒక్కటైనా గెలిచి పరువు నిలుపుకునే వాళ్లని పార్టీ కార్యకర్తలే అంటున్నారు.

## సైన్‌బోర్డుల తొలగింపుతో...

# నెల్లూరుకు షైనింగ్



జిల్లా కలెక్టర్ శ్రీధర్ చాలారోజులకి నగరం విషయంలో ఓ మంచి పని చేశారు. నగరంలో విచ్చలవిడిగా పాతుకుపోయిన ప్రకటనల బోర్డులను వెంటనే తొలగించాలని మునిసిపల్ సిబ్బందిని ఆదేశించాడు. మంత్రి రామనారాయణరెడ్డి సైతం కలెక్టర్ మాటలకు వంత పాడడంతో మునిసిపల్ సిబ్బంది విజృంభించింది.

బైపాస్‌రోడ్డు నుండి మొదలుపెట్టి నగరంలో వున్న బోర్డులు, ఫ్లెక్సీలు తొలగించేశారు. ఇంకా కొన్ని అక్కడక్కడా వున్నప్పటికీ ఇప్పటివరకూ తొలగించిన ప్రాంతాలన్నీ కళకళలాడిపోతున్నాయి. నెల్లూరు నగరం ఒక్కసారిగా పెద్దదైపోయిందా అన్నంత విశాలంగా కనిపిస్తుంది. నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ స్థాయికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారిగా వుండాలి. కాని ఎందుకనో ఇప్పటివరకూ ఆ దిశగా ప్రయత్నాలు జరగలేదు. ఇక స్థానిక రాజకీయనేతల అండదండలతో వారి అనుయాయులు తమ ఇష్టానుసారం నగరంలో బోర్డులను పెట్టేశారు. ఈ బోర్డుల వల్ల నగరం కళతప్పోయింది. ఎక్కడచూసినా అడ్డదిడ్డాలుగా ప్రకటనలు కనిపిస్తుండడంతో వికారంగా తయారయ్యింది.

ఇటీవల ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం నగరంలో పర్యటించిన జిల్లా కలెక్టర్‌కు ఈ బోర్డులు అసహ్యం కలిగించినట్లున్నాయి. వెంటనే మునిసిపల్ కమీషనర్‌కి ఆదేశాలు జారీచేసి బోర్డుల తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

నిజానికి నెల్లూరు నగరం ఆశించిన మేరకు అభివృద్ధి చెందడం లేదు. పారిశ్రామికంగా జిల్లా ప్రపంచ వ్యాపార రంగాలను ఆకర్షిస్తున్నప్పటికీ నగరం మాత్రం "శని" పట్టినట్లుగా అభివృద్ధిబాట పట్టలేదు. పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థలను ఇంకా మెరుగుపరచాలి. ముఖ్యంగా నగరంలో పలు కూడళ్లలో వెలసిన విగ్రహాల చుట్టూ వున్న ఐలాండ్లపై తమ ఇష్టానుసారం పోస్టర్లను అతికించి గలీజు చేస్తున్నారు. ఈ సమస్యకు "లాయర్" గతంలోనే అనేకసార్లు పరిష్కారం సూచించినా పట్టించుకున్న నాథుడే లేడు. ఒకానొక సందర్భంలో యస్.పి.కి లిఖిత పూర్వక ఫిర్యాదు కూడా అన్నమయ్య విగ్రహ కమిటీ పక్షాన అందించడం జరిగింది.

ఈ పోస్టర్లు అతికించేవారు నగరం మొత్తంలో కలిపి 50మంది కూడా వుండరు. అన్ని పోలీసుస్టేషన్ల ద్వారా వీరి సమాచారాన్ని సేకరించి వీరందరినీ ఒక చోటకు చేర్చి గట్టిగా కౌన్సిలింగ్ చేస్తే ఇక మళ్లీ ఐలాండ్ల పైన వీళ్లు పోస్టర్లు అతికించరు. కేవలం విగ్రహాల వద్దే కాకుండా పోలీసుశాఖ ఏర్పాటుచేసిన నో పార్కింగ్ బోర్డులపైనా, నోఎంట్రీ బోర్డులపైన కూడా ఈ ఘనులు పోస్టర్లు అతికిస్తుంటే (మిగతా 5వ పేజీలో)

సత్యం గ్రూప్
సత్యంజీ
సింహపురి సిటి
అందమైన గ్రీన్‌పార్క్
వి.ఆర్. స్కూల్ దగ్గర, ధనలక్ష్మీపురం, మెయిన్ రోడ్డు, ముత్తుకూరు రోడ్డు, నెల్లూరు.
Plot Size 36 X 60
డ్యూప్లెక్స్ హౌస్
ప్రారంభం ధర 50 లక్షలు
మొదటి ఇద్దరికి 5 లక్షల విలువ గల ప్లాటు గిఫ్ట్‌గా ఇవ్వబడును.
ఈ హౌస్ పూర్తి అయిన తరువాత ఖచ్చితమైన ధర 60 లక్షలు
Plot Size 36 X 60
డ్యూప్లెక్స్ హౌస్
ప్రారంభం ధర 46 లక్షలు
మొదటి ఇద్దరికి 5 లక్షల విలువ గల ప్లాటు గిఫ్ట్‌గా ఇవ్వబడును.
ఈ హౌస్ పూర్తి అయిన తరువాత ఖచ్చితమైన ధర 56 లక్షలు
మీ పెట్టుబడులు రెట్టింపు కొరకు You Tube, R.R., S.Tv., Gem Channels చూడండి.
శుక్రవారం 7.30 P.M.
శనివారం 10.30 A.M.
7.30 P.M.
ఆదివారం 10.30 A.M.
బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
9133 222 558
0861-2318286, 2341183
08622272555


# ప్రభాతం

భారతదేశపు అత్యుత్తమ ప్రధాని ఎవరు? అని ఇటీవల ఓ జాతీయ పత్రిక నిర్వహించిన సర్వేలో స్వర్గీయ ఇందిరాగాంధీని సైతం వెనక్కినెట్టి అటల్ బిహారీ వాజ్‌పేయి మొదటిస్థానంలో నిలిచారు. ఇందిర ఈ దేశపు అత్యుత్తమ ప్రధాని. సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో ఆమె దిట్ట. కాకపోతే ఆమె ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన పరిస్థితులు వేరు. ఆనాడు సంపూర్ణ మెజార్టీతో, తిరుగులేని ఆధిక్యంతో ఆమె ప్రభుత్వాన్ని నడిపింది. గట్టిగా పనిచేసే ప్రతిపక్షం కూడా లేకుండాపోయింది.

వాజ్‌పేయి ప్రధానిగా పనిచేసిన వాతావరణం వేరు. 18పార్టీలను కలుపుకుని సంకీర్ణ ప్రభుత్వాన్ని ఆయన నడిపారు. అన్ని పార్టీల వారికీ ఆమోదయోగ్యమైన నేతగా సమర్థవంతమైన నిర్ణయాలను తీసుకుంటూ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఆరున్నరేళ్లపాటు సమర్థవంతంగా నడిపారు. ఇందిరకు వాజ్‌పేయికు వున్న తేడా అదే! వాజ్‌పేయి లాంటి సర్వజనామోదమైన నాయకుడు ఇప్పుడు బీజేపీలో లేకుండా పోయాడు. కాబట్టే ఎన్డీఏ కూటమిలో ప్రధాని అభ్యర్థి విషయమై రింగాట మొదలైంది. కాంగ్రెస్‌లో రెండో ప్రశ్నకు అవకాశం లేదు. అక్కడ ప్రశ్న ఒకటే... జవాబు ఒకటే! కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థి ఎవరు అంటే సమాధానం రాహుల్. రాహుల్‌గాంధీ ఎవరూ అంటే కాంగ్రెస్‌పార్టీ ప్రధాని అభ్యర్థి. కాని ఎన్డీఏలో పరిస్థితి అది కాదు. ప్రధానమంత్రి అభ్యర్థి విషయంలో ఎన్డీఏలో అంతర్గత విభేదాలు తలెత్తే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎన్డీఏలో బీజేపీ జాతీయపార్టీ కాబట్టి ప్రధానమంత్రి అభ్యర్థి ఆ పార్టీ నుండే వుంటారన్నది జగమెరిగిన సత్యం. ఎన్డీఏలోని అన్ని పక్షాలు కూడా దీనిని అంగీకరిస్తున్నాయి. అయితే అవే పార్టీలు వ్యక్తిగతంగా నాయకుల విషయంలో విభేదిస్తున్నాయి. బీజేపీలో ప్రధానమంత్రి అభ్యర్థిగా నేరంద్ర మోడీకి మద్దతు పెరుగుతుంది. పార్టీలో ఒక్కో నాయకుడు నోరు విప్పుతూ మోడీకి మద్దతుగా బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. బీజేపీ అంతర్గత వ్యవహారాలను నిర్దేశించే సంఘ్ పరివార్ సంస్థలు సైతం నరేంద్ర మోడీ వైపే మొగ్గుచూపుతున్నాయి. బీజేపీలో చాలామందికి మోడీ అంటే ఇష్టం లేదు. కాని ఇప్పుడున్న పరిస్థితుల్లో మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడమే పార్టీకి ప్రయోజనం కలిగిస్తుంది. బీజేపీ జాతీయ నాయకత్వంలో మోడీతో పాటు అద్వానీ, సుష్మాస్వరాజ్, అరుణ్‌జైట్లీ వంటి నాయకులు రేసులో వున్నా పార్టీకి ఓట్లు తెచ్చిపెట్టగలిగేది మోడీ అభ్యర్థిత్వమేనన్నది నిర్వివాదాంశం.

మరి బీజేపీ మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే ఎన్డీఏ కూటమిలోని మిగతా పార్టీల స్పందన ఏ విధంగా వుంటుందన్నది పెద్దప్రశ్న. ఎన్నికలకు ముందే బీజేపీ మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే కూటమిలో నుండి బయటకొచ్చే మొదటి పార్టీ జనతాదళ్(యు). ఎన్డీఏలో బీజేపీ తర్వాత రెండో పెద్దపార్టీ దళ్(యు). మోడీ అభ్యర్థిత్వం విషయంలో ఆ పార్టీ మొదటి నుండి తన వ్యతిరేకతను వ్యక్తం చేస్తూనే వుంది. ప్రధాని అభ్యర్థి బీజేపీ నుండి వుంటారని చెబుతూనే, మోడీ విషయంలో మాత్రం ఆ పార్టీ అభ్యంతరం చెబుతుంది.

ఇటుచూస్తే బీజేపీపై రోజురోజుకు మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించాలనే ఒత్తిడి పెరుగుతుంది. మోడీ అభ్యర్థిత్వానికి ఆమోదం తెలపాలంటే దళ్(యు)ను వదులుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. మరోపక్క శివసేన మోడీని వ్యతిరేకిస్తూ సుష్మాస్వరాజ్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తుంది. అయితే శివసేన మోడీని అభ్యర్థిగా ప్రకటించినా కూటమిని వదిలి వెళ్లకపోవచ్చు. మోడీ విషయంలో దళ్(యు) బయటకు పోతే కొత్తగా మిత్రపక్షాలు వచ్చి చేరే అవకాశం కూడా లేకపోలేదు.



## ఎన్డీఏలో రింగాట!

ప్రధానమంత్రి అభ్యర్థి ఎంపిక విషయంలో బీజేపీ, జేడీ(యు)ల మధ్య అంతర్యుద్ధం సాగ... మొదలైంది. బీజేపీలో మెజార్టీ వర్గీయులు నరేంద్ర మోడీ వైపు మొగ్గుచూపుతుండగా ఎన్డీఏలో రెండవ పెద్దపార్టీ అయిన జేడీ(యు) మాత్రం మోడీ అభ్యర్థిత్వం తమకు ఇష్టమైనా అమోదయోగ్యం... [illegible]

ఒకప్పుడు ఎన్డీఏ కూటమిలో వుండి బయటకు వచ్చేసిన అన్నాడీఎంకె అధినేత్రి జయలలితకు నరేంద్ర మోడీ పట్ల సానుకూల దృక్పథం వుంది. ఎన్డీఏ కూటమిలోకి ఆ పార్టీ వచ్చినేరే అవకాశాలను తోసిపుచ్చలేము. ఒరిస్సా ముఖ్యమంత్రి, బీజూ జనతా దళ్ అధినేత నవీన్ పట్నాయక్‌తోనూ మోడీకి సన్నిహిత సంబంధాలున్నాయి. 2002 గుజరాత్ అల్లర్లను మినహాయిస్తే పరిపాలనలో అందరికీ ఆదర్శవంతమైన నాయకుడు మోడీ! నవీన్ పట్నాయక్‌కు ఆయన నాయకత్వం పట్ల నమ్మకముంది. నవీన్ పట్నాయక్ ఒకప్పుడు ఎన్డీఏ భాగస్వామే. పాత బంధం తిరిగి కలిసినా ఆశ్చర్య పోవాల్సిందేమీ లేదు. ఇక తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ యూపీఏతో పూర్తిగా సంబంధాలు తెంచుకుంది. వచ్చే లోక్‌సభ ఎన్నికలలో మూడో కూటమి లేకపోతే ఆమె ఎన్డీఏలో చేరక తప్పదు. కాకపోతే మోడీ అభ్యర్థిత్వాన్ని ఆమె కొంతవరకు వ్యతిరేకించే అవకాశాలున్నాయి.

కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ముసుగులోవున్న కుటుంబస్వామ్య పార్టీ. ఇందిరమ్మ కుటుంబంలో నుండి అభ్యర్థి వస్తారంటే ఇక అడిగేవాళ్ళు వుండరు. కాని ఎన్డీఏలో ప్రధాని అభ్యర్థి ఎంపికకు పెద్ద కసరత్తే చేయాల్సి వస్తుంది. ప్రధాని అభ్యర్థిని నిర్ణయించేసరికి ఎన్డీఏలో ఎన్నో మార్పులు చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

## అంతర్జాతీయం

- పాండిచ్చేరి మాజీముఖ్యమంత్రి షణ్ముగం(84) ఈ నెల 2వ తేదీ కన్నుమూసారు. 1954లో కాంగ్రెస్ ద్వారా రాజకీయ రంగప్రవేశం చేసిన ఆయన 2000-2001లలో సీఎంగా పనిచేశారు.
- భారత్‌తో సంబంధాలకు మొగ్గుచూపే సీనియర్ సెనేటర్ జాన్‌కెర్రీని అమెరికా విదేశాంగశాఖ మంత్రిగా నియమించారు.
- భారత అమెరికన్ శాస్త్రవేత్త రంగస్వామి శ్రీనివాసన్‌ను అమెరికా అధ్యక్షుడు ఒబామా నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ అవార్డుతో సత్కరించారు. ఈ నెల 1వ తేదీన వైట్‌హౌస్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో 12మంది శాస్త్రవేత్తలకు ఈ పురస్కారాలు అందజేశారు.
- రైలుఛార్జీల పెంపుపై కేంద్ర రైల్వేమంత్రి పవన్‌కుమార్ బన్సాల్ అచితూచి మాట్లాడుతున్నారు. రైల్వే బడ్జెట్ ప్రవేశపెట్టేదాకా ఛార్జీల పెంపు విషయంలో ఏమీ తెల్చలేమంటున్నారు.
- విదేశీమారకద్రవ్యం చట్టాలను ఉల్లంఘించినందుకుగాను ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్‌రాయల్స్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ 98.5కోట్లు జరిమానా కట్టాలంటూ నోటీసులు జారీచేసింది. సినీనటి శిల్పాశెట్టి ఈ ఫ్రాంచైజీ ఓనర్. జరిమానా నోటీసుపై షేమా అప్పిలేట్‌కు పూర్తిస్థాయిలో అప్పీలు చేస్తామని రాజస్థాన్‌రాయల్స్ ప్రకటించింది.
- భారత క్రికెట్ జట్టుకు శిక్షకుడిగా బాధ్యతలు నెరవేర్చేందుకు తాను సిద్ధంగా వున్నానని మాజీక్రికెటర్ అజారుద్దీన్ ప్రకటించారు.
- మనుషుల తలలు నరికి వేరుచేసి, దేహంలోని ఇతర అవయవాలను ముక్కలు ముక్కలు చేసి తీహార్‌జైలు సమీపంలో పడేస్తూ వచ్చి పోలీసులకే సవాల్ విసిరిన చంద్రకాంత్‌ఝా(40) అనే నిందితుడికి ఢిల్లీకోర్టు మరణించేవరకు జీవితఖైదు శిక్ష విధించింది. నిందితుడిది బీహార్ రాష్ట్రంలోని మాధేపురా. నిందితుడిపై కనికరం చూపడానికి వీల్లేదని ఈ సందర్భంగా న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.
- భారత సొలిసిటర్ జనరల్ పదవికి సీనియర్ న్యాయమూర్తి రోహింటన్ నారిమన్ రాజీనామా చేసారు. రాజీనామా లేఖను ప్రధానికి, న్యాయశాఖ మంత్రికి పంపారు. న్యాయశాఖమంత్రి అశ్వినీకుమార్‌తో ఉన్న విభేదాలవల్లే ఆయన రాజీనామా చేసినట్లు సమాచారం.
- పాకిస్తాన్ ఒక నకిలీ దేశమని హిందూ, ముస్లిం అనే ద్విజాతి సిద్ధాంతాన్ని రెచ్చగొట్టి బ్రిటీషర్లు ఆదేశాన్ని కృత్రిమంగా సృష్టించారని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ మార్కండేయకట్జూ పేర్కొన్నారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- అవిశ్వాసం ఎప్పుడు పెట్టాలో తెలుసు. - పాదయాత్రలో చంద్రబాబు.
వ్యాఖ్య :- ప్రభుత్వం పడిపోదనుకున్నప్పుడా...?

వార్త :- త్వరలో సొసైటీ సంఘ ఎన్నికలు. - సీఎం.
వ్యాఖ్య :- అన్నీ మనం అధికారంతో గెలిచే ఎన్నికలేనన్నమాట.

వార్త :- బాబు చేతిలోనే ప్రభుత్వ మనుగడ. - నల్లారి.
వ్యాఖ్య :- ఒకప్పుడు కాంగ్రెస్ రాజకీయ జన్మనిచ్చింది కాబట్టే ఆ ఋణం తీర్చుకుంటున్నాడేమో!

వార్త :- సీఎంకు అధిష్టానం పిలుపు.
వ్యాఖ్య :- ఆయన ఢిల్లీలో కూడా ఒక ఇంటిని పెట్టుకుంటే సరిపోతుంది.

వార్త :- గల్ఫ్ బాధితులను ఆదుకుంటాం. - మంత్రి శ్రీధర్‌బాబు.
వ్యాఖ్య :- వాళ్ళంతా వచ్చాకనా?

వార్త :- బలహీన లోక్‌పాల్‌ను వ్యతిరేకిస్తాం. - వెంకయ్యనాయుడు.
వ్యాఖ్య :- ఏదో ఒకటి... ముందు తేనీయండి.

వార్త :- పాలనా భాషగా తెలుగు. - మండలి బుద్ధప్రసాద్.
వ్యాఖ్య :- అధికారులంతా తెలుగు ట్యూషన్‌లు పెట్టించుకోవాల్సి వస్తుంది.

వార్త :- జేపీ, టీఆర్ఎస్‌తో కలుస్తాం. - సీపీఐ నారాయణ.
వ్యాఖ్య :- మనం కలవడానికి బ్యాలెన్స్ వుండేది వాళ్లేగా!

వార్త :- పార్టీ పునరుత్తేజానికి ప్రణాళిక. - కాంగ్రెస్ నేతల భేటీలో రాహుల్ వెల్లడి.
వ్యాఖ్య :- మీరు ఎక్కువగా తిరక్కపోతే పార్టీ పునరుత్తేజం ఆటోమేటిగ్గా జరిగిపోద్ది.

వార్త :- లోక్‌సభకు ముందస్తు ఎన్నికలు రావచ్చు. - ములాయం జోస్యం.
వ్యాఖ్య :- ప్రధాని కావాలనే తొందర ఎక్కువవుతున్నట్టుంది.

వార్త :- తెలంగాణపై ఏకాభిప్రాయం అసాధ్యం. - లగడపాటి.
వ్యాఖ్య :- ఏకాభిప్రాయం వచ్చే వరకుంటే ఇంత రచ్చ ఎందుకు?

వార్త :- ఉన్నత విద్యలో నాణ్యత పెంచాలి. - రాష్ట్రపతి
వ్యాఖ్య :- నాణ్యత ఏమోగాని చదువు ఖర్చు మాత్రం పెరిగింది.

### ప్రవచనాలు బాగున్నాయి

[illegible]

### మత సహనం దూరంగా వుండాలి

[illegible]

### రెండో రాజధాని చేయాలి

హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా ప్రకటించాలి. ఇదే తెలంగాణ సమస్యకు అసలు పరిష్కారం. హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయడంవల్ల దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలకు ఉపయోగకరంగా వుంటుంది. కేంద్రం ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలి.

- బి.వి. [illegible], హైదరాబాద్.

### కళాకారులపై కనికరం

[illegible]

- [illegible], నెల్లూరు.

PDF Compressor Free Version



# సింహపురిలో సమైక్యాంధ్ర గర్జన

సింహపురిలో సమైక్య నినాదం దద్ద రిల్లింది. అంతర్లీనంగా ప్రజల్లో గూడు కట్టు కున్న సమైక్య నినాదం కట్టలు తెంచు కుంది. మంగళవారం సమైక్యాంధ్ర జేఏసి ఆధ్వర్యంలో నగరంలోని విఆర్ కళాశాల మైదానం నుంచి వేలాదిమంది ప్రదర్శన నినాదాలతో ఏసి సెంటర్ ఆంధ్రాస్వూపం వద్దకు చేరుకుంది. ప్రజల మనోభావా లను పరిగణలోకి తీసుకోకుండా తొందర పాటు నిర్ణయం తీసుకుంటే తీవ్ర పరిణా మాలు ఉంటాయని, అమరజీవి వార సులుగా రాష్ట్రాన్ని విడదీసేందుకు ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించమని హెచ్చరిం చారు. నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి మాట్లాడుతూ మంత్రి పదవి కోసం తెలంగాణా ఉద్యమాన్ని తెరమీదకు తెచ్చిన కేసీ ఆర్ బుద్ధిగా పార్టీని ఏదో ఒక పార్టీలో కలిపేసి మంత్రి పదవి తీసు కుని చాపచుట్టేయాలన్నారు. దేశంలో అతి పెద్ద రెండో రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను రెండు ముక్కలుగా విడగొట్టాలని డిమాండ్ చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్ర మంలో నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీంద్రబాబు, న్యాయ వాదుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వేనాటి చంద్రశేఖరరెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారా యణరెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, సమై క్యాంధ్ర విద్యార్థి జేఏసి రాష్ట్ర కన్వీనర్ డి.వి.కృష్ణయాదవ్, విద్యార్థి జేఏసీ నాయ



కులు, డిసిసి ఇన్‌చార్జి అధ్యక్షుడు చాట్ల నరసింహారావు, ఆనం రంగమయూర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యదర్శి ఇవి రామి రెడ్డి నగరపాలక సంస్థ ఉద్యోగుల సంఘం, లారీ యజమానుల సంఘం, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్, పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్, పాండురంగ అన్నదాన సమాజం, ప్రైవేటు కళాశాల సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు వేలాదిగా పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు

నెల్లూరు బార్ ఇసోసియేషన్ ఆధ్వర్యంలో సమైక్యాంధ్రకు మద్దతుగా న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు. బార్ కార్యదర్శి ఇవి రామిరెడ్డి, న్యాయవాదుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వంలో న్యాయ వాదులు సమైక్యాంధ్రకు మద్దతుగా నగరంలో ర్యాలీ నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం నినాదాలతో విఆర్‌సీ మైదానంలో సమైక్యాంధ్ర జేఏసీ ఏర్పాటుచేసిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ సభ్యులు రోజారెడ్డి, టి.గోపాల్‌రెడ్డి, న్యాయవాదులు ఎం.రామచంద్రా రెడ్డి, కోదండరామిరెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, అబీబుల్లా, బార్ అసోసియేషన్ సభ్యులు దుర్గాప్రసాద్, రమాదేవి, సురేష్‌బాబు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆర్వి శేషయ్యనాయుడు చిరస్మరణీయుడు



శేషయ్యనాయుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అతిథులు

కళలకూ, కళాకారులకు, కళాసంస్థలకు, సాహిత్య రంగాలకు విశిష్ట సేవలందించిన జిల్లా టాక్స్‌బార్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు స్వర్గీయ ఆర్విశేషయ్యనాయుడు చిరస్మరణీయుడని ఏఆర్ అడిషనల్ ఎస్పీ, ఎసి నాగేశ్వరరావు అన్నారు. శనివారం వివిధ కళాసంస్థలు ఆధ్వర్యంలో నెల్లూరు టౌనుహాలులో ఆర్వీ శేషయ్యనాయుడు సంతాపసభలో పాల్గొని మాట్లాడుతూ అంతరిస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను కాపా డేందుకు శేషయ్యనాయుడు ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరాల సుబ్రహ్మణ్యయాదవ్, మెట్టు రామచంద్రప్రసాద్, పాటూరు శ్రీనివాసులు, శింగంశెట్టి మురళీమోహన్‌రావు, కళాంజలి అనంత్, కేతా సుబ్బారావు, ఎ.జయప్రకాష్, బివి నరసింహం ఆలూరి శిరోమణిశర్మ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు కర్ణుడు ఆర్వీ శేషయ్యనాయుడు:**

నెల్లూరులో దానకర్ణుడిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంతరించుకున్న ఆర్వీ శేషయ్యనాయుడు కళాకారుల హృదయాల్లో ఎన్నటికి చెరగని గుర్తులా ఉండిపోతారని నగర శాసన సభ్యులు ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి పేర్కొన్నారు. 3వతేదీ 25కళాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాపసభలో ముంగమూరు మాట్లాడుతూ ఆర్వీ శేషయ్య నాయుడు ఉన్న నివాసగృహం వీధికి ఆర్వీ శేషయ్యనాయుడు పేరు పెట్టేందుకు కృషిచేస్తాన న్నారు. ఆయన విగ్రహం తయారీకి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి కృష్ణారెడ్డి, ఏఆర్ఏఎస్పీ ఎసి నాగేశ్వరరావు, దేవరాల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు @ 2013

(మొదటిపేజీ తరువాయి)

జరపాలి. 2014లో జరగాల్సిన ఎన్నిక లను ఒక సంవత్సరం ముందే జరిపేస్తే పోలా... అదే జరగబోతుంది రేపు.

రాహుల్‌గాంధీని అర్జంట్‌గా ప్రధానిని చేయడమే తమ జీవిత లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ అధిష్టానం అందుకు అనువైన వాతావరణం కోసం చూస్తుంది. ఇప్పటికే యూపిఏ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ఈ పరిపాలన ఇదే విధంగా సాగేకొద్దీ ఆ వ్యతిరేకత ఇంకా పెరిగి, కాంగ్రెస్ ఓటుబ్యాంకు క్రమంగా తరగడం ఖాయం. అదీగాక 2014లో ఎన్నికలంటే ఏప్రిల్, మే నెలలో పెట్టాలి. మంచి ఎండలు... విద్యుత్‌కోతలు, మంచి నీళ్ల సమస్యలు అధికంగా వుంటాయి. ఇతరత్రా సమస్యలు తలెత్తుతాయి. అదీగాక ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పరిస్థితి అంత బాగాలేదు. కాంగ్రెస్ గట్టిగా వుండిన ఆంధ్ర ప్రదేశ్‌లోనూ ఈసారి నాలుగు సీట్లు కూడా వచ్చేటట్టు లేదు. కర్నాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలలో తప్పితే మిగతా అన్ని రాష్ట్రాలలో ప్రాంతీయపార్టీల మీద ఆధారపడి పోటీ చేయాల్సిందే! ప్రభుత్వ వ్యతిరేకత మరింత పెరగకముందే వర్షాలు నెలకొని మంచి నీళ్లు, విద్యుత్ కోతలు వంటి సమస్యలు తలెత్తని అక్టోబర్, నవంబర్ నెలల్లో ముం దస్తు ఎన్నికలకువెళ్ళే దిశగా కాంగ్రెస్ అధిష్టానం అడుగులు వేస్తున్నట్లు తెలు స్తుంది. ఈమేరకు ఆ పార్టీ ప్రముఖుల నుండే సంకేతాలు వెలువడుతున్నాయి.

మరోవైపు ప్రధాన ప్రతిపక్షం బీజేపీ కూడా ముందస్తు ఎన్నికలకు సిద్ధమన్నట్లు ప్రకటిస్తూనే, ప్రధాని అభ్యర్థి ఎంపికలో మాత్రం మల్లగుల్లాలు పడుతుంది. నరేంద్ర మోడీ ప్రధానిరేసులో ముందుండగా, అద్వానీ, సుష్మాస్వరాజ్‌లు సైతం ఆశ పడుతున్నారు.

ముందస్తు ఎన్నికల వూహాగానాల నేపథ్యంలో తృతీయఫ్రంట్ నిర్మాణానికి ములాయంసింగ్‌యాదవ్ సన్నాహాలు చేస్తున్నారు. కొడుక్కి యూపీ సీఎం కుర్చీని అప్పగించి ఆయన ఖాళీగా వున్నారు. కాలం కలిసొస్తే ప్రధాని కావాలని కలలు కంటున్నారు. అందుకే తనంతటతానే తృతీయఫ్రంట్ నిర్మాణానికి పూనుకుని ఆ టెంట్‌లోకి వామపక్షాలతో పాటు మరికొన్ని ప్రాంతీయపార్టీలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో దేవేగౌడలాగా అదృష్టం తలుపుతడితే ప్రధానిపీఠం ఎక్కొచ్చనే ఆశలు నితీష్‌కుమార్, మాయా వతి, జయలలిత, మమతా బెనర్జీ వంటి నాయకుల్లో సైతం వున్నాయి. వీరందరి ఆశలు పండుతాయో... మండుతాయో చూడాలంటే ముందస్తు ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్టానం తథాస్తు అనాల్సిందే! కాంగ్రెస్ అధిష్టానం ఈ దిశగా సంప్రదింపులు, పరిస్థితులపై అంచనాలు, పొత్తులపై ప్రయత్నాలు చేస్తుంది.

## తమ్ముడా? తనయులా?

(3వ పేజీ తరువాయి)

తీర్చిదిద్దాడు. మూడు నెలలుగా వివేకా వూర్లో లేకున్నా నెల్లూరురూరల్‌లో పార్టీ పరంగా గాని, అధికారికంగా గాని కార్యక్ర మాలన్నీ విజయకుమార్‌రెడ్డే పర్యవేక్షిస్తు న్నారు. మరోపక్క కొడుకులు ఆనం చెంచుసుబ్బారెడ్డి, రంగమయూర్‌రెడ్డిల పేర్లు సైతం రాజకీయ కోణంలో వినిపిస్తున్నాయి. ఏ.సి.సుబ్బారెడ్డిని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం ఛైర్మన్‌గా చేసి, అక్కడి నుండి ఆయన రాజకీయారంగేట్రం జరగాలనే ప్రతిపాదన కూడా వుంది. ఆ కుటుంబానికి అది సెంటిమెంట్ కూడా! వివేకా మాత్రం రాజకీయ వారసత్వంలో తనయుల కంటే తమ్ముళ్లకే మొదటి ప్రాధాన్యతనిస్తాడు. తనయులు కూడా తండ్రి ఆలోచనలకు అనుగుణంగా పోతే 'ఆనం' బ్రాండ్ రాజకీయాలు అలాగే కొనసాగుతాయి.

## ఏకమైన నేతలు

(3వ పేజీ తరువాయి)

ఆనం రామనారాయణరెడ్డి రెండో విడత ఎన్నికలకు ముందు బ్యాంకు ఛైర్మన్ అభ్యర్థి విషయమై మిగిలిన నాయకులతోనూ చర్చించినట్లు తెలుస్తుంది.

డీసీసీబీతో పాటు డీసీఎంఎస్ ఛైర్మన్ నియామకం జరగాల్సివుంది. కాబట్టి డీసీసీబీని ఒకరు, డీసీఎంఎస్‌ను మరొకరు తీసుకునే విధంగా రాజీప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. అయితే ఇరువర్గాలు కూడా మొదటి ప్రాధాన్యతను బ్యాంకు ఛైర్మన్ పదవికే ఇస్తున్నాయి. సీఎం, పీసీసీ చీఫ్, ఇన్‌ఛార్జ్ మంత్రుల స్థాయిలోనే ఈ పంచాయితీ తేలాల్సివుంది.

## నెల్లూరుకు షైనింగ్

(3వ పేజీ తరువాయి)

పోలీసుశాఖ పట్టీపట్టనట్లు వ్యవహరిం చడం దారుణం. కలెక్టర్ గారు ఇప్పటికైనా స్పందించి ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అలాగే పోలీసుశాఖ ద్వారా ఈ పోస్టర్ దాడిని అదుపుచేయిస్తే అందమైన సుందర నగరంగా నెల్లూరును తీర్చిదిద్దుకోవచ్చు. ఇప్పటికే అభివృద్ధి చెందిన చిన్నచిన్న పట్టణాలతో సైతం పోల్చిచూస్తే నెల్లూరు నగరం అధమ స్థానంలో వుందంటే అది ఎంత సిగ్గుచేటో మనం ఆలోచించుకోవాలి. శుభం జరుగు గాక...!

## రేటు పెరిగిన ఓటు

ఈ సహకార సంఘ ఎన్ని కల్లో ఓట్లు వేల రూపాయలు పలికినట్లు తెలుస్తుంది. సాధా రణ ఎన్నికల్లో ఓటుకు 500 నుండి వెయ్యిరూపాయల దాకా పోవడం జరిగింది. కాని సహ కార ఎన్నికల్లో అతికొద్ది మందికి మాత్రమే ఓటు హక్కు ఉండడం, వారి ఓటు కీల కంగా మారడంతో కొన్ని చోట్ల ఒక్కో ఓటును వెయ్యి రూపా యల నుండి పదివేల రూపా యల వరకు కూడా పెట్టి కొన్నట్లు తెలిసింది. 2వేల ఓట్లు కలిగిన సొసైటీలలో కూడా ఛైర్మెన్ అభ్యర్థుల ఖర్చు పాతికలక్షల నుంచి కోటి పాతికలక్షల దాకా అయ్యిం దంటే ఓటు ఖరీదు ఎంతగా పెరిగిందో అర్థం చేసుకో వచ్చు. రాజకీయ నాయకుల కంటే ఓటర్లే ఇప్పుడు తెలివిని ప్రదర్శిస్తున్నారు. సహకార సంఘంలో ఓటర్లుగా చేరా లంటే ఒక్కో ఓటుకు 330 రూపాయలు కట్టాలి. ఈ డబ్బును ఆయా సొసైటీల్లో పోటీ చేస్తున్న నాయకులే పెట్టి ఓట్లు నమోదు చేయించారు. అయితే ఇక్కడితో సీన్ ముగిసి పోలేదు. ఎన్నికల ముందు రోజున షరామామూలుగా ఓటుకు రేటు లెక్కకట్టాల్సి వచ్చింది.

ఎన్నికలు ఖరీదైపోయా యని, ఇక పోటీ చేయలేమని నాయకులు చేతులెత్తే పరి స్థితులు వచ్చాయి.

## శేషయ్యా...

## మళ్ళీ ఎప్పుడు పుడ్తావయ్యా!

\- చిన్ని నారాయణరావు

ఓ మహోన్నత మానవీయమూర్తి
యువతను వెల్గించిన అద్వితీయస్ఫూర్తి
అలసిసొలసి...'బ్రదర్' సెలవంటూ
తిరిగిరాని లోకాలకు తరలివెళ్ళిపోయాడు
మానవ సంబంధాల మూలాల్లోకి
జనాన్ని నడిపించిన మహర్షి
ఆత్మీయకేతనమై పరవశించిన హితైషి
తాను మాత్రం నిష్క్రమించాడు
సాహితీ కళారంగాల పాలిట
ఆత్మబంధువు
నయవంచనల లోకాన్ని
ప్రేమార్ద్రతలతో లాలించిన అనురాగ సింధువు
అశాశ్వత ఆకృతిని విడచి
పరీమళమై నింగికెగసాడు
ఆయన మరణంతో
చెమ్మగిల్లని నయనంలేదు
ఆయన ఆదర్శం అడుగుజాడకు
అశ్రులు చాచని ఎద కన్పించదు
సింహపురి చరిత్రపుటల్లో
శాశ్వతమే నీ చేవ్రాలు
కోట్లు సంపాదించకున్నా
జనాన్ని సంపాదించుకొన్నావ్
ఏ జన్మకైనా ఇంతేచాలు
తెల్లారేసరికి దినకరుడికి
నీరూపం కన్పించక
ముఖం వెలవెలబోయింది
పొద్దుగుంకే వేళ శశాంకుడు
నీవదనం కోసం
తేరిపారచూడ్డం తనవంతైంది
శేషయ్యా-
మళ్ళీ మా కోసం ఎప్పుడు
పుడ్తావయ్యా
స్వీట్ తాతయ్యవై
మానవతాదీపం
ఎప్పుడు వెలిగిస్తావయ్యా!

PDF Compressor Free Version



## నెల్లూరు కబుర్లు

### ఆనం ఇంట...
## పరిపూర్ణానందస్వామి



ఆనం సోదరులతో మాట్లాడుతున్న స్వామి పరిపూర్ణానంద సరస్వతి

కాకినాడ శ్రీ పీఠం అధిపతి శ్రీ పరిపూర్ణానంద స్వామి సోమవారం నెల్లూరు కావువీధిలోని నెల్లూరు రూరల్ శాసనసభ్యులు ఆనం వివేకానందరెడ్డి ఇంటికి వెళ్లారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రూరల్ కాంగ్రెస్ నాయకులు ఆనం విజయ కుమార్‌రెడ్డి, వీరి మాతృమూర్తి, స్వర్గీయ ఆనం వెంకురెడ్డి సతీమణి రమణమ్మ, వివేకా సతీమణి హిమవతిలు పరిపూర్ణానందస్వామికి పాదపూజ నిర్వహించారు. పరిపూర్ణానందస్వామి హైదరాబాద్‌లో వున్న వివేకాకు ఫోన్‌చేసి ఆయన ఆరోగ్యక్షేమసమాచారం అడిగారు. అనంతరం స్వామి కోమల విలాస్ అధినేత ప్రసాద్ ఇంటికి కూడా వెళ్లారు.



పుట్టుకతోనే చర్మవ్యాధితో బాధపడుతున్న కలువాయి మండలం పర్లకొండ దళితవాడకు చెందిన నాగేంద్రసాయిని ఈనెల 4వతేదీన నెల్లూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినం కార్యక్రమంలో పరామర్శిస్తున్న జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్, ఏఎస్పీ టి.చంద్రశేఖర్.

## చిన్నారులకు మెరుగైన వైద్యం

డా॥ బి.భారతి




సమావేశంలో ప్రసంగిస్తున్న డా॥ భారతి, మిగతా వైద్య బృందం

చెన్నైలోని విజయా హాస్పిటల్‌లో చిన్నపిల్లల వ్యాధులకు మెరుగైన వైద్యసేవలు అందించి అనేకమంది ప్రాణాలను కాపాడామని హాస్పిటల్ సిఇఓ డా॥ బి.భారతి తెలిపారు. 3వ తేదీ ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ జిల్లా శాఖ సహకారంతో విజయ మెడికల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో డా॥ భారతి మాట్లాడారు. గతంలో పుట్టిన వెయ్యిమంది చిన్నారుల్లో వివిధ కారణాలతో 150మంది వరకు మృతి చెందారని, ప్రస్తుతం వైద్యరంగం అభివృద్ధి చెందడంతో మరణించే వారి సంఖ్య 44కు తగ్గిందన్నారు. తమ విజయా హాస్పిటల్‌లో చిన్నపిల్లల వ్యాధులకు మెరుగైన చికిత్స అందించేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు దేవికుమారి, అనిల్‌కుమార్, బాబు, రాజశేఖర్‌రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వై.శ్రీనివాసరావు, నగరంలోని పలువురు చిన్నపిల్లల వైద్యులు పాల్గొన్నారు.

## ఆడిటర్ల ఆధ్యాత్మికబాట



స్వామితో నెల్లూరు ఆడిటర్లు

నెల్లూరు సి.ఏ చాప్టరు ప్రారంభ దిన వేడుకలు నెల్లూరు వెంకటాచలంలోని సి.ఏ ఇన్స్టిట్యూట్‌లో ఇటీవల జరిగాయి. ఎప్పుడూ అకౌంట్స్‌లో మగ్నతూ ఆడిట్‌లలో లీనమయ్యే ఆడిటర్లు కేవలం వృత్తికే పరి మితం కాకుండా ఆధ్యాత్మికతతో ఆనందించాలనుకొన్నారో ఏమో నెల్లూరులో గీతాజ్ఞానయజ్ఞంతో ప్రజల్ని సమ్మోహితుల్ని చేసిన పూజ్య శ్రీ పరిపూర్ణానంద సరస్వతి స్వామిని ఆహ్వానించారు. కుటుంబాలతో ఈ సభకు విచ్చేసిన ఆడిటర్లు స్వామీజీ అనుగ్రహసంభాషణాన్ని శ్రద్ధగా విన్నారు. స్వామీజీని ఆహ్వానించడంలోనూ సభ విజయవంతం చేయడంలో సి.ఏ చాప్టరు అధ్యక్షులు వివిఎమ్‌వి సుబ్బారావు శ్రద్ధ వహించారు.

## రైల్వేస్టేషన్ వద్ద పార్కింగ్ ఇబ్బందులు

నగరంలో నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ వద్ద వాహనదారులు పార్కింగ్ విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ నాలుగు పార్కింగ్ స్థలాలను కేటాయించారు. కారుకు 15రూపాయలు, ద్విచక్రవాహనాలకు 5రూపాయలు, సైకిల్‌కు 2రూపాయలు లెక్కన వసూలు చేస్తున్నారు. అంతేకాదు పార్కింగ్‌చేసిన తర్వాత రెండుమూడు గంటలు దాటితే మరో 5రూపాయలు లెక్కన వసూలు చేస్తున్నారు. రైల్వేస్టేషన్‌కు వచ్చి ఏ రైలు ఎప్పుడు వస్తుందో విచారణకు వెళ్ళినా, అక్కడ ఉన్న ఏటీఎంలో నగదు డ్రాచేయాలన్నా పార్కింగ్ రుసుమును వసూలు చేస్తున్నారు. ఈ ప్రాంతం ముందు భాగం అంతా రైల్వేస్థలం. ఆ స్థలంలో ఇన్ని పార్కింగ్‌స్థలాలా అని ప్రయాణీకులు పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సీఎం పర్యటన వాయిదా?

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి జిల్లా పర్యటన వాయిదా పడ్డట్లుగా తెలుస్తుంది. ఇందిరమ్మ బాటలో భాగంగా ఆయన ఈ నెల 7, 8, 9తేదీలలో జిల్లాలో పర్యటించాల్సి వుంది. తేదీలు అధికారికంగా ఖరారు కాకపోయినా అధికార యంత్రాంగం ఆ దిశగా కసరత్తు చేసింది. ఈమేరకు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు కూడా శిలాఫలకాలు తయారుచేయించారు. అయితే ఓ పక్క డీసీసీబీ ఎన్నికల హడావిడి, మరో పక్క ఢిల్లీ పరిణామాల నేపథ్యంలో కిరణ్ జిల్లా పర్యటన వాయిదా పడ్డట్లుగా తెలుస్తుంది.

### సరస్వతి నిధికి
## ఐటిడిఏ ఉద్యోగిని విరాళం



కలెక్టర్‌కు విరాళం అందచేస్తున్న కె.అనూరాధ

జిల్లా కలెక్టర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సరస్వతి నిధికి జిల్లా గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయం ఏపిఓ కె.అనూరాధ 20వేల రూపాయలు విరాళంగా అందజేశారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ బి.శ్రీధర్‌ను కలిసి ఆమె విరాళం చెక్కును అందజేశారు. పేద విద్యార్థుల ఉన్నతచదువుల కోసం కలెక్టర్ చేస్తున్న కృషికి తనవంతు చేయూత నందించాలనే ఉద్దేశ్యంతోనే తన జీతంలో నుండి ఈ విరాళం అందించినట్లు ఈ సందర్భంగా అనూరాధ తెలిపారు. ప్రభుత్వ అధికారిగా వుండి ఉదారంగా 20వేల రూపాయలు విరాళం ఇచ్చిన అనూరాధను కలెక్టర్ బి.శ్రీధర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు సరస్వతీనిధికి కోటి 87లక్షల విరాళాలు వచ్చాయని, ఈ డబ్బు మీద వచ్చే వడ్డీతో 45మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా నెల్లూరుజిల్లాలోనే సరస్వతీనిధిని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## అమ్మవారికి 108కాసుల చైను



ఇ.వో శ్రీనివాసరెడ్డికి హారాన్ని అందజేస్తున్న సాయిప్రసన్నకుమార్

నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఎం.సాయి ప్రసన్నకుమార్ 5,52,650రూపాయల విలువచేసే 108బంగారు కాసుల హారాన్ని కానుకగా అందజేశారు. 161తులాల బరువుగల ఈ దండలోని 108కాసులపైన 108అష్టోత్తర నామాలను లిఖించారు. సాయికుమార్ తల్లిదండ్రులు ఒంగోలులో వుంటున్నారు. ఈ నెల 2వ తేదీన ఆయన తన కుటుంబ సభ్యులతో కలసివచ్చి ఆలయ ఇఓ వెండిదండి శ్రీనివాసరెడ్డికి ఈ హారాన్ని అందజేశారు.

### ఉపాధి నిఘా అధికారిగా
## దయాకర్‌రెడ్డి

ఉపాధిపనులకు సంబంధించి జిల్లా నిఘా అధికారిగా దయాకర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. చిత్తూరుజిల్లా జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తూ ఆయన పదవీ విరమణ చేసారు. సోమవారం ఆయన డ్వామా పి.డి గౌతమిని మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం బాధ్యతలు తీసుకున్నారు.

## పోతులూరిని కించపరిస్తే సహించం

భగవత్ స్వరూపుడు విశ్వబ్రాహ్మణుల కులదైవం శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామిని కించపరిచే విధంగా శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురించిన పుస్తకాలను ప్రభుత్వం వెంటనే నిషేధించాలని విశ్వబ్రాహ్మణ సేవాసంఘం వ్యవస్థాపక పట్టణ అధ్యక్షుడు కందుకూరు చెంగయ్య ఆచారి డిమాండ్ చేశారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నాలుగు శతాబ్దాలుగా ప్రజలలో పూజలు అందుకుంటున్న స్వామి చరిత్రపై లేనిపోని అనుమానాలు కల్పించేలా పుస్తకాన్ని రచన చేసిన మర్రి వెంకట నరసింహారెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు. వెంటనే పుస్తకాలను తగులబెట్టి అవి లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

### సబ్‌రిజిస్ట్రార్లకు
## కొత్త సెల్‌ఫోన్లు

రాష్ట్ర ఖజానాకు భారీమొత్తంలో నిధులు సమకూర్చే విభాగాల్లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఒకటి. రాష్ట్రవ్యాప్తంగా ఉండే 435మంది సబ్‌రిజిస్ట్రార్లకు సియూజి కనెక్షన్‌తో రూ.3వేలు విలువైన సెల్‌ఫోన్లను త్వరలో ప్రభుత్వం సమకూర్చనుంది. ప్రతినెల కనీస బిల్లు రూ.100లును కూడా ప్రభుత్వం చెల్లిస్తుంది. సియూజీ ఫోన్ల కొనుగోలుకు దాదాపు రూ.13లక్షలు, ప్రతి నెలా బిల్లు మొత్తం రూ.43వేలు భారం ప్రభుత్వంపై పడనుంది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్(ఆర్ అండ్ ఎస్) విభాగాన్ని కేంద్రీకృతం చేసే చర్యల్లో భాగంగా సబ్‌రిజిస్ట్రార్‌ల నుంచి నిరంతరం సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుంది. అందుకోసం సియూజీ కనెక్షన్‌తో కూడిన సెల్‌ఫోన్లను ప్రభుత్వం అందించనుంది.



బుధవారం నెల్లూరు నవాబుపేటలోని రైతుబజారులో 29రూపాయలకే కిలో బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, డిఎస్‌పి ఉమామహేశ్వరరావు తదితరులు

# బంగారుబాతుగా కృష్ణపట్నం



విజయవాడ డివిజన్‌కు ఆదాయాలపంట

కృష్ణపట్నం పోర్టు పుణ్యమా అని విజయవాడ రైల్వే డివిజన్‌కు ఆదాయం పంట పండుతోంది. కృష్ణపట్నంపోర్టు రైల్వేలైన్ ఏర్పడక ముందు రెవెన్యూ పరంగా విజయవాడ రైల్వే డివిజన్ అట్టడుగున వుండేది. కాని ఈ పోర్టు వచ్చాక ఆదాయం భారీగా పెరిగింది. జనవరి నెలలో విజయవాడ రైల్వే డివిజన్ ఆదాయం 305కోట్లకు చేరింది. దీనికి కృష్ణపట్నంపోర్టు ప్రధానకారణం. ఈ పోర్టు వల్లే దేశం లోని అన్ని రైల్వేలలో ఆదాయపరంగా విజయవాడ జోన్ 4వ స్థానంలో నిలిచింది. 2009 జూన్7న కృష్ణ పట్నం రైల్వేలైన్ ప్రారంభమైయ్యింది. క్రమక్రమంగా ఈ పోర్టు నుండి ఎగుమతులు దిగుమతులు పెరిగాయి. పోర్టుకు బొగ్గు, ఎరువులు దిగుమతి అవుతున్నాయి. వీటిని వందలాది ర్యాక్‌ల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. జనవరిలో 2.53మిలియన్ టన్నుల సరుకును రవాణా చేయాలని రైల్వే అధికారులు లక్ష్యంగా పెట్టుకోగా అంతకుమించి 2.83మిలియన్ టన్నుల సరుకును రవాణా చేసారు. పోర్టు నుండి ఇప్పటివరకు నెలకు సరాసరి 279ర్యాకుల ద్వారా మాత్రమే సరుకు రవాణా చేయగా, జనవరి నెలలో 302ర్యాక్‌ల ద్వారా రవాణా చేసారు. ప్రతిరోజూ పోర్టు నుండి 10గూడ్స్‌రైళ్లు సరుకులతో వివిధ ప్రాంతాలకు వెళుతున్నాయి. ముడి ఇనుపఖనిజం రవాణా ఆగిపోయింది గాని, ఈ పోర్టు నుండి మళ్లీ ముడి ఇనుపఖనిజం ఎగుమతులను కూడా మొదలుపెడితే ఆదాయంలో సూపర్‌ఫాస్ట్ రైళ్లకంటే వేగంగా దూసుకుపోవడం ఖాయం.

# దేశాభివృద్ధిలో వైద్యరంగం కీలకం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వెంకయ్యనాయుడు

దేశాభివృద్ధిలో వైద్యరంగం కీలకమని, ప్రతి జిల్లాలో ప్రభుత్వం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు ముప్పవరపు వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. ఆదివారం వెంకటాచలం స్వర్ణ భారత్ ట్రస్టులో చెన్నై విజయా ఆసుపత్రి సహకారంతో కీళ్లు ఎముకుల వ్యాధుల ఉచిత చికిత్స శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య రంగానికి నిధులు కేటాయించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించా లన్నారు. వైద్యవిద్య పూర్తి చేసుకున్నవారు గ్రామీణ ప్రాంతాల్లో కనీసం మూడేళ్ళపాటు వైద్యసేవలందించేలా ప్రభుత్వం నిబంధనలను రూపొందించాలన్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే వైద్యపరికరాలపై సుంకాలు తగ్గించాలన్నారు. విజయా ఆసుపత్రి అధినేత సి.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆహారపు అలవాట్ల వల్లనే వ్యాధులు ప్రబలుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, డైరెక్టర్లు జనార్ధన్ రాజు, పద్మయ్య పాల్గొన్నారు.

# ఢిల్లీ నుంచి గల్లీ వరకు పోరాడుతాం



తెలుగుదేశంపార్టీ రాజకీయ సిద్ధాంతాలతో పుట్టిన పార్టీ అని, ఢిల్లీ నుంచి గల్లీ వరకు కాంగ్రెస్‌పై పోరాడు తోందని టీడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 3వ తేదీ నెల్లూరులో విలేకర్ల సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై టీడిపి నాలుగుసార్లు అవిశ్వాసం పెట్టిందని, కాంగ్రెస్, టీడిపి కుమ్మక్కయ్యాయని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ పాతపాటే పాడుతుందన్నారు. రాష్ట్రపతి ఎన్నికల సమయంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రణబ్‌ముఖర్జీకి ఎందుకు ఓటు వేసిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలు గవర్నర్‌ను కలవాలన్నారు.

# అందమైన నగరంగా నెల్లూరు

## రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఆనం




అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరులోని మెక్లిన్స్‌రోడ్డు వద్ద సిసిరోడ్డు, జనశక్తినగర్‌లో డ్రైనేజీల నిర్మాణానికి ఈ నెల 4న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శంకు స్థాపనలు చేసారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నగర శాసనసభ్యులు ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి అధ్యక్షత వహించి మాట్లా డుతూ నెల్లూరులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నగరాన్ని గణనీయంగా తీర్చిదిద్దడం జరుగుతుం దని తెలిపారు. మంత్రి ఆనం రామనారా యణరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు కార్పొ రేషన్ పరిధిలోని సిమెంట్‌రోడ్లు, డ్రైనేజీ, అంతర్గతరోడ్లు, పార్కులు అభివృద్ధి పరచి నెల్లూరును సుందరనగరంగా చేస్తామని తెలిపారు. రూ.650కోట్లతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి టెండర్లు పిలవడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభిస్తారన్నారు. ఇందిర జలనిధి ద్వారా రూ.125 కోట్లతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మిస్తామని, రూ.600కోట్లతో సంగం బ్యారేజీ నుండి పైపులైన్లు నిర్మాణా లకు తగిన చర్యలు తీసుకుంటామని తెలి పారు. దీంతో 2050సంవత్సరం వరకు తాగునీటి సమస్య లేకుండా వుంటుందన్నారు. రూ.18కోట్లతో బోసు బొమ్మ నుండి అయ్యప్ప గుడి వరకు ఆరులైన్ల రోడ్డు విస్తరణ చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో సోనియా గాంధీ నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వినూత్నరీతిలో అమలు చేయడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాకాటి నారా యణరెడ్డి, మాజీకార్పొరేటర్లు చాట్ల నర సింహారావు, ఆనం విజయకుమార్‌రెడ్డి, రంగయ్యనాయుడు, నరేంద్ర, ఆర్.డి.ఓ మాధవీలత, కమీషనర్ టి.యస్.ఆర్. ఆంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

# అవాక్కయ్యారా...

- ఇక ఫోన్‌చేస్తే...గూబగుయ్‌మంటుంది...
- కాల్ చార్జీలు భారీగా పెంపు



ఇక నుంచి ఫోన్ చేస్తే వినియోగదారుడికి గూబగుయ్ మనేలా చార్జీలలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం టెలికాం ఆపరేటర్లకు స్పెక్ట్రమ్ చార్జీలను పెంచడంతో ఆపరేటర్లు ఆభారాన్ని వినియోగదారులపై వేసారు. అన్ని రీచార్జి వోచర్లపై ప్రస్తుతమున్న సర్వీస్, ప్రాసెసింగ్ చార్జీలను రెండింతలు చేసేశారు. ఈ మార్పుతో జిల్లా వినియోగదారులపై 4కోట్లభారంపడనుంది. ప్రస్తుతం ఇప్పటి వరకూ సెకండుకు ఒక పైసా వసూలుచేస్తున్న అన్ని టెలికాం కంపెనీలు తమరేట్లలో మార్పులు చేశారు. ఇక నుంచి ఎయిర్‌టెల్, ఐడియా, డొకొమో కంపెనీలు సెకనుకు 1.2పైసలు, రిలయన్స్ 1.5పైసలు, బీఎస్ఎన్ఎల్ 1.2పైసలు వసూలు చేయనున్నాయి. బియస్ఎన్ఎల్ నుంచి ఇతర నెట్‌వర్క్‌లకు వెళ్ళే కాల్స్‌కు సెకనుకు 1.3పైసలు వసూలు చేయనున్నారు. వెన్నెల ప్లస్, పవర్‌ప్యాక్‌ల కింద ఇతర నెట్‌వర్క్‌లకు ఫోన్‌చేస్తే 80పైసలు చార్జీవేస్తారు. ఈ కొత్త ఛార్జీలతో వినియోగదారుడు అవాక్కయ్యే పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో 10లక్షలకు పైగా కనెక్షన్లు ఉంటే అందులో ఎయిర్‌టెల్, బియస్ఎన్ఎల్, వొడాఫోన్లు ఎక్కువ వాటాను ఆక్రమించేశాయి. ఈ కొత్తధరలతో వినియోగదారులు లబోదిబోమనే పరిస్థితి ఏర్పడింది.

**ఇంటర్నెట్...ఎస్ఎంఎస్‌ల్లోను:** బియస్ఎన్ఎల్ నేస్తంప్లాన్ ద్వారా ప్రతినెలా వినియోగదారుడు ఇప్పటి వరకు 100ఎస్‌యంఎస్‌లు ఉచితంగా పంపుకొనేవారు కాని దాన్ని 60కి కుదించారు. వెన్నెలప్లస్‌లో ఇప్పుడున్న 250ని 100కి తగ్గించారు. గతంలో ఎయిర్‌టెల్ కంపెనీ ఒక జీబీ ఇంటర్నెట్ వసతిని 98కు అందించగా ప్రస్తుతం దాన్ని 125కు పెంచేశారు. మిగిలిన కంపెనీలు కూడా ఇదే దారిలో వెళ్ళాయి. బియస్ఎన్ఎల్ గతంలో 13రూపాయలకు 2వేల ఎస్ఎంఎస్‌లు అందిస్తుండగా ఆ పథకానికి గుడ్‌బై చెప్పారు. ఇక మీదట సాధారణ ఎస్ఎంఎస్ ఆఫర్ కావాలంటే 68రూపాయలు చెల్లించాల్సిందే.

# ఆధార్ అవస్థలు

ఫించన్‌లకి, రేషన్‌కి, గ్యాస్‌కి, ప్రభుత్వం ఆధార్‌కార్డులతో ముడిపెట్ట డంతో ప్రజలు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీకావు.

ఆధార్‌కార్డ్ ఇస్తేనే గ్యాస్ ఇస్తామని ఏజెన్సీలంటున్నాయి. ఫించన్‌లకి, రేషన్‌కు సయితం ఈ ఆధార్‌కార్డులే అడుగు తున్నారు. కానీ ప్రభుత్వమేమో ఆధార్ కార్డుల మంజూరు ప్రక్రియను సంపూ ర్ణంగా నిర్వహించడంలేదు. జిల్లాలో ఇంత వరకు ఆధార్ కార్డుల జారీ కేంద్రాలను సవ్యంగా ఏర్పాటు చేయలేదు. ఆధార్ కార్డుల కోసం నెల్లూరు తహశీల్దార్ కార్యాల యానికి ప్రతిరోజు పెద్దసంఖ్యలో జనం వచ్చి ధరఖాస్తులు లేక వెనక్కిపోతున్నారు.

సత్యంజీ గ్రూప్
సత్యంజీ
సింహపురి సిటి
అందమైన గ్రీన్ పార్క్
వి.ఆర్. స్కూల్ దగ్గర, ధనలక్ష్మీపురం, మెయిన్ రోడ్డు, ముత్తుకూరు రోడ్డు, నెల్లూరు.
నెల్లూరు సిటిలో 36 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో
బ్యాంకులోన్ కస్టమర్స్‌కు
డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ 1100 Sft.
23,00,000/-
SPOT CASH
14,00,000/-
ఫ్లాట్స్-1లో ఈ అవకాశం 10 మందికి మాత్రమే.
* Car Parking Extra
సర్వీస్ అపార్ట్‌మెంట్స్ 400 Sft.
ఫర్నిచర్‌తో కలిపి
10,00,000/-
*Car Parking Extra మాత్రమే.
33 అం॥ ప్లాట్స్ బై బ్యాక్ పద్ధతిలో
2 సం॥లకే
డబుల్ బెనిఫిట్
మొదటి 60 మందికి మాత్రమే.
మీ పెట్టుబడులు రక్షింపు కొరకు You Tube, R.R., S.Tv., Gem Channels చూడండి.
శుక్రవారం 7.30 P.M.
శనివారం 10.30 A.M.
7.30 P.M.
ఆదివారం 10.30 A.M.
బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
9133 222 558
0861-2318286, 2341183
08622272555
www.satyamglanddevelopers.org
e-mail : jayasankar441@yahoo.com

## కదంబం

# నేటి జీవన దృశ్యాలు

కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి
కనిగిరి. 99487 74243.



జీవితంలో...
వినకూడని రహస్యాల్లాగానే
కనకూడని నిజాలూవుంటాయ్!
పరమని మురిసే స్వేచ్ఛ
శాపమై వేధించడమూ కద్దు!
ఇదేమిటో
మాటలకు ముసుగులుంటేనే ముచ్చటట!
నగ్నంగా వుంటే నమ్మేటట్లు లేదీలోకం!
గుండెకు ముల్లుగుచ్చి
దుఃఖాన్ని హృదయానికెత్తినప్పుడుగాని
తెలీదు అనురాగమని నమ్మిన అసలు స్వరూపం!
జననం వెంట మరణం
నక్కినక్కి నడుస్తున్నట్లే
ప్రేమ వెంట గాయమూ నడుస్తుందని
అనుకోకపోవడమే అవివేకమేమో!
ఎక్కడో దారితప్పి కదా!
వాస్తవికతను వదలి
అవాస్తవికత వెంట పరుగులెత్తుతుంటారు!
మనిషిని ప్రవహించనీయని విశ్వాసం
ఆలోచన, వివేకాన్ని చంపుతూ
మురికిగుంటను చేసి కూర్చోబెడుతుంటూంది!
కళాత్మకత లోపించిన కళ్ళు
పూలచెట్లకు రాళ్ళు కాసినట్లు
దీపం చీకట్లను వెదజల్లుతున్నట్లు భ్రమిస్తూంటాయ్!
ఆనందంతో మొదలైన పరిచయాలు
దుఃఖాన్ని బహుకరించి పోతుంటాయ్!
ఈకాలంలో వినకూడని మాటలు లాగానే
కనకూడని చేతలు వుంటాయ్!సుమా!

## తెలుగు అకాడమీలో ప్రత్యేక కోర్సులు

ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా తెలుగురాని ప్రభుత్వ, ప్రభుత్వేతర ఉద్యోగులకు తెలుగు అకాడమి ప్రత్యేకకోర్సులను అందిస్తోంది. ఇందులో "తెలుగు పరిచయ కోర్సు", "తెలుగు ఉన్నత కోర్సు" పేరిట 48రోజుల్లో తెలుగులో మాట్లాడడం, చదవడం, రాయడం నేర్పిస్తారు. ఈ కోర్సుల్లో చేరేందుకు 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులు. ఉన్నత కోర్సులో చేరేందుకు పరిచయకోర్సు పూర్తిచేసి ఉండాలి. 48రోజుల వ్యవధిగల కోర్సులు ఫిబ్రవరి 18నుంచి ప్రారంభమవుతాయి. ప్రభుత్వ పనిదినాల్లో సాయంత్రం 5 నుండి 7గంటల మధ్య తరగతులు నిర్వహిస్తారు. ఆసక్తిగల వారు హిమాయత్‌నగర్‌లోని తెలుగు అకాడమీలో నేరుగా సంప్రదించవచ్చును. లేదా 9966230475, 040 – 23225215కి ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చు.

## వాగ్గేయకారులకు నృత్యనీరాజనం

శ్రీగురుకృప కళాక్షేత్రం 14వ వార్షికోత్సవ సంబరాలు ఈనెల 9న నెల్లూరు టౌనుహాలులో నిర్వహిస్తామని వ్యవస్థాపకులు సురభి గాయత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9గంటల నుండి రాత్రి 9గంటల వరకు వాగ్గేయకారులు త్యాగరాజస్వామి, శ్యామాశాస్త్రి, దీక్షితులు, తాళ్ళపాక అన్నమాచార్యులు, నారాయణ తీర్థులు, జయదేవుడు, రామదాసు, క్షేత్రయ్యల కీర్తనలకు కళాక్షేత్రం విద్యార్థినులు నృత్యాభినయంతో "వాగ్గేయకారులకు నృత్యనీరాజనం" చేస్తారని తెలిపారు. కళాభిమానులు, కళాపోషకులు, కళాకారులను వారు ఈ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నారు.

## గల్పిక

# రోషంతో నెల్లూరొచ్చిన వివేకా

ఐఆర్ 20-420 హైబ్రీడ్ మున్సిపల్ కార్పొరేషన్ ముదురుదోమలకు ప్రసిద్ధిగాంచిన నెల్లూరు మహానగరం. ఏ.సి. సెంటర్‌లోని ఆనం దర్బార్ అది. అక్కడ కుర్చీలకు సెంటీమీటర్ ఎత్తున దుమ్ము పేరుకు పోయివుంది. ఎక్కడ చెత్త అక్కడే వుంది. మూడు నెలలుగా స్టైల్ ఆఫ్ సింహపురి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి (63) నెల్లూరులో లేకపోవడంతో అక్కడ నెలకొన్న పరిస్థితి అది. అక్కడేవున్న ఆయన పెంపుడుకుక్క వివేకా ఫోటో వైపు... నువ్వు నెల్లూరెప్పుడొస్తావు రాజా అన్నట్లు దీనంగా చూస్తూ వుంది.

అంతలో అక్కడకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ, మాజీకార్పొరేటర్లు చాట్ల నరసింహారావు, పిండి సురేష్, సన్నపరెడ్డి పెంచలరెడ్డి, శిరిగిరి చక్రవర్తి, మేకల నరేంద్ర, పుట్టా రామకృష్ణారెడ్డి, రావుల జ్యోతి, సుభాషిణి, షాలిని వంటి వాళ్లు కూడా వచ్చారు. నెల్లూరుకు వివేకా ఎప్పుడొస్తాడనేదాని మీద వాళ్లు సమావేశమయ్యారు. సన్నపరెడ్డి పెంచలరెడ్డి వుండి... బాస్ వూళ్లో వున్నన్నిరోజులు మేము ఆయనను తిట్టుకోని రోజంటూ వుండదు. వీధుల్లో, శ్మశానాల్లో, దొంకల్లో, వంకల్లో మమ్మల్ని తెగ తిప్పేవాడు... ఎక్కడ ప్రోగ్రాం పెట్టినా ఫోన్లు సందులేకుండా వచ్చేవి. ఆయనున్నన్ని రోజులు ఆయన వెంట తిరగలేక చచ్చాం... కాని ఈరోజు ఎక్కడ తిరగాలో తెలియక ఛస్తున్నాం... ఆయన లేకుంటే మాకేమీ పాలుపోవడం లేదు. అయినా నెల్లూరు వదిలి ఆయన ఇన్ని రోజులు హైదరాబాద్‌లో వున్నాడంటే గ్రేటే! అలవాటుగా మేం ప్రతిరోజూ ఈ సెంటర్‌దాకా రావడం, బాస్ వూళ్లో లేడు కదా అని గుర్తొచ్చి వెనక్కిపోవడం ఒక అలవాటుగా మారిపోయింది. ఇంతకీ మా బాస్ నెల్లూరెప్పుడొస్తాడో చెప్పండి అని రామనారాయణరెడ్డిని అడిగాడు. దానికాయన... మీ బాస్ రిఎంట్రీ సమరసింహారెడ్డి సినిమాలో హీరో బాలకృష్ణ లెవల్లో వుండాలంట... నెల్లూరు రైల్వేస్టేషన్‌లో అందరూ చూస్తుండగా ఇంకా ప్లాట్‌ఫాం మీద ఆగకముందే నడుస్తున్న ఛార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో నుండీ దూకేయాలట... ఇప్పుడు దూకితే తొడ ఎముక చిట్లినందువల్ల అలా చేయడం డేంజర్ అని డాక్టర్లు చెప్పారు. కాబట్టి ఆ స్థాయిలో ఫిట్‌నెస్ వచ్చేదాకా ఆయన నెల్లూరుకు రాకపోవచ్చునన్నాడు. అందుకు చాట్ల నరసింహారావు... ఫిట్‌నెస్ రావడానికి ఆయనేమన్నా వరల్డ్‌కప్ క్రికెట్ పోటీలకు పోతున్నారా... నెల్లూరుకే కదా రమ్మనేది. అంతగా ట్రైన్ షాట్ కావాలనుకుంటే డూప్‌ను పెడదాం... ఎవరన్నా ఫైట్‌మాస్టర్‌కు ఆయన గెటప్ వేయించి ట్రైన్‌లో నుండి దూకిద్దాం... తర్వాత సీక్రెట్‌గా ఒరిజినల్ వివేకా ఎంటర్ అవుతారు. నెల్లూరులో ఆయన లేకపోయేసరికి అరాచకాలు పెరిగిపోతున్నాయి. అధికారులు మాట వినడంలేదు. నగరం నిండా వున్న ఫ్లెక్సీబోర్డులను ధ్వంసం చేసారు. దీనివల్ల వ్యాపారులకు కోట్ల రూపాయల నష్టం వచ్చింది. మా బాస్ వుంటే ఇలా జరిగేదా? అంటూ ఆవేదనగా ప్రశ్నించాడు. పిండి సురేష్ వుండి... ఆయన లేని వూళ్లో మాకు వుండాలనిపించడం లేదు. ఆయన వున్న హైదరాబాద్‌లోనే వుండాలనిపిస్తుంది. ఆయన నెల్లూరు రాకుంటే మేమే హైదరాబాద్ వచ్చి అక్కడే వుంటామన్నాడు. చక్రవర్తి అందుకుని... వివేకన్న వూళ్లోవుంటే పొద్దు ఎప్పుడు పొడుస్తుందో, ఎప్పుడు కుంగుతుందో కూడా తెలిసేది కాదు. కాని ఇప్పుడు మాకు ఒకరోజు ఒక యుగంలా నడుస్తుందని చెప్పాడు. దానికి రామనారాయణరెడ్డి... మనం ఎంత బ్రతిమలాడినా ఆయన ఇప్పట్లో నెల్లూరొచ్చేలా కనిపించడం లేదు. కొంచెం లేటయినా సరే లేటెస్ట్‌గా రావాలనే ఆలోచనలో ఆయనున్నాడు. ఆయన నెల్లూరొచ్చాడంటే గతంలో ఏ విధంగా సుడిగాలిలా తిరిగాడో ఇప్పుడూ అదే విధంగా తిరగాలి... ఆరోగ్యం ఆ స్థాయిలో కుదుటపడేదాకా ఆయన వచ్చే అవకాశం లేదన్నాడు. ఆయనకిష్టమైన హీరోయిన్ అనుష్కతో ఈయన్ను హీరోగా పెట్టి నెల్లూరులో సినిమా తీస్తున్నామంటే తప్పకుండా వచ్చే ఛాన్సుందని మేకల నరేంద్ర ఐడియా ఇచ్చాడు. అందుకు రామనారాయణరెడ్డి.. ఆయన వుంటున్నది హైదరాబాద్‌లోనే... అనుష్క వుండేది అక్కడే... కాబట్టి సినిమా అక్కడే తీసుకోమంటాడుగాని నెల్లూరులో తీస్తామంటే వస్తాడా అని చెప్పాడు. రావుల జ్యోతి వుండి... ఆయనను రప్పించాలంటే ఒక ఐడియా... నెల్లూరు కార్పొరేషన్‌కు వెంటనే ఎన్నికలు పెట్టండి... ఆయన పరుగెత్తుకుంటూ వస్తాడని చెప్పింది. దానికి రామనారాయణరెడ్డి... మీ తెలివి తెల్లారినట్లే వుంది. ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికలంటే ఆ భారమంతా నామీదే పెడతాడు. మధ్యలో నేను నలిగిపోతాను. ఇంకేదన్నా ఉపాయం వుంటే చెప్పండి అని అన్నాడు.

అప్పటిదాకా అంతా వింటున్న భానుశ్రీ కలుగజేసుకుని... ఆయనను నెల్లూరుకు తీసుకురావడం మన చేతుల్లో లేదు. ఒక్క ప్రతిపక్ష నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాదాల వెంకటేశ్వర్లు వంటివారి చేతుల్లోనే వుంది... అని చెప్పింది. ఆ మాటకు మిగతా అందరూ... అదెలా అంటూ నోరుతెరచి ప్రశ్నించారు. అదెలాగో నేను చేసి చూపిస్తాను అంటూ సోమిరెడ్డి, కోటంరెడ్డి, మాదాల లకు ఫోన్‌లు చేసింది.

★★★★★

హైదరాబాద్‌లోని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బంగళాలోని ఓ గదిలో వివేకా టీవీ చూస్తున్నాడు. ఆయన కోసం ప్రత్యేకంగా 'ఏసిటీ' ఛానెల్ ఏర్పాటు చేసారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో సోమిరెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి వున్నాడు. 15ఏళ్ల పాటు ఈ నగరానికి ఛైర్మన్‌గా, ఎమ్మెల్యేగా పనిచేసి వివేకానందరెడ్డి ఈ ప్రజలను గాలికొదిలి పోయాడు. ఈ ప్రజలను నెల్లూరు దోమలకు వదిలేసాడు. అవి ప్రజల రక్తాన్ని పీల్చేస్తున్నాయి. రక్తం ఇద్దామని ఎవరైనా రక్తదాతలు రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకుకు వెళితే వారి ఒంట్లో రక్తం వుండడం లేదు. వివేకా మాత్రం హైదరాబాద్‌లో ఏ.సి. గదుల్లో రెస్ట్ తీసుకుంటున్నాడు... నెల్లూరు ప్రజల మీద ఆయనకుండే ప్రేమ ఇంతేనా... ఈ ప్రజల ఓట్లతో గెలిచి, ప్రజలనే గాలికొదిలేస్తారా? ఆయన నిజంగా ప్రజానాయకుడేనా? అని ప్రశ్నించారు. సోమిరెడ్డి ప్రెస్‌మీట్ చూసేసరికి వివేకాకు ఎక్కడలేని రోషం పొడుచుకొచ్చింది. ఆ వెంటనే లైవ్‌లో మాదాల వెంకటేశ్వర్లు ప్రెస్‌మీట్... నెల్లూరు ప్రజలు బాధల్లో వుంటే ఎమ్మెల్యే మాత్రం హైదరాబాద్‌లో వున్నాడు. నెల్లూరు జనాల చేత ఓట్లేయించుకుని ఈరోజు వాళ్ల ముఖం చూడ్డం మానేసాడు. నెలనెలా వస్తున్న కరెంట్ బిల్లులు చూసి నెల్లూరులో 50మందికి గుండెపోటు వచ్చింది. వాళ్లను ఆదుకునేవాళ్లే కరువయ్యారు. వివేకాకు అసలు ప్రజల సమస్యలే పట్టడం లేదు... అని చెప్పాడు. తర్వాత కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రెస్‌మీట్... వివేకా, నీవల్లే నెల్లూరు నగరం పాడైపోయింది. ఎక్కడచూసినా మురికిపందులు, ఇరుకు సందులు.. మీ హయాంలో అవినీతి తప్ప అభివృద్ధి జరగలేదు. ఈ విషయంలో బహిరంగ చర్చకు సిద్ధం... రా... దమ్ముంటే రా... మీకు చేతవుంటే నాతో డిబేట్‌కు రా... ఈ టీవీ, మా టీవీ, టీవీ9, టీవీ5 ఏ ఛానెల్‌లోనైనా చర్చకు రెడీ... ఇన్తీమే సవాల్ అని ముగించాడు. అది వినగానే వివేకా కళ్లు ఎర్రబడ్డాయి. పౌరుషంతో రోమాలు నిక్కబొడుచుకున్నాయి. కోపంతో పక్కనేవున్న కుర్చీని లేచి తన్నాడు. తనకు బాగా లేదనే విషయం కూడా మర్చిపోయి ఆ వూపులోనే లేచి ప్యాంటు, షర్టు తగిలించుకుని... వస్తున్నారా... మీ అందరికీ అక్కడికే వచ్చి సమాధానం చెబుతానంటూ... నేరుగా కారు ఎక్కి స్వయంగా తోలుకుంటూ మన్మథుడు సినిమాలో నాగార్జున మాదిరిగా నెల్లూరు బయల్దేరాడు. వివేకా నెల్లూరు వస్తున్న విషయాన్ని అక్కడి సిబ్బంది ఆనం రామనారాయణరెడ్డికి ఫోన్ చేసి చెప్పారు. అప్పుడాయన... భానుశ్రీతో మీరువేసిన ప్లాన్ సక్సెస్ అయ్యిందమ్మా... థ్యాంక్యూ అని చెప్పాడు. అందుకు భానుశ్రీ... థ్యాంక్స్ చెప్పాల్సింది నాకు కాదన్నా, సోమిరెడ్డి, కోటంరెడ్డి, మాదాల వెంకటేశ్వర్లులకు. వాళ్లచేత ప్రెస్‌మీట్‌లు పెట్టి మా బాస్‌ను తిట్టించింది నేనే.. వాళ్లు తిట్టేసరికి రోషమొచ్చి ఆయన నెల్లూరొస్తున్నాడని అసలు విషయం చెప్పింది.

## ఏమిటీ వైపరీత్యం

# ముంచుకొస్తున్న పాశ్చాత్య విష సంస్కృతి



ప్రపంచ దేశాల్లో భారత సంస్కృతికి ప్రత్యేకమైన స్థానం, గుర్తింపు వుంది. మన సంప్రదాయాల్ని గౌరవిస్తూ విదేశీయులు సైతం అనుసరించడం మనకు గర్వకారణం. మానవ సంబంధాలు "మనీ" సంబంధాలుగా మారిపోతున్న ఈరోజుల్లో పులిని చూసి నక్క వాతలు పెట్టుకొన్న చందాన పాశ్చాత్య విషసంస్కృతికి భారత సంస్కృతిని బలి చేస్తున్నారు. ఈమధ్య విశాఖపట్నంలో ఒక వ్యాపార సంస్థ నిర్వహించిన ఫ్యాషన్‌షోలో అందాలభామలు తమ దుస్తులపై వినాయకుడి బొమ్మలను చిత్రించుకుని పోటీపడడం అత్యంత దారుణమైన విషయం. ఇక్కడే కాదు, గతంలో పాశ్చాత్య దేశాల్లో కొన్ని వ్యాపారసంస్థలు మహిళలు ధరించే దుస్తులపై హిందూ మతానికి చెందిన దేవుళ్లు, దేవతల బొమ్మలను ముద్రించి విక్రయించడం, ఆ దుస్తులను మహిళలు ఫ్యాషన్‌గా ధరించి విచ్చలవిడిగా తిరగడం క్షమించరాని విషయం. ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే అవుతుంది. హిందువులు పూజించి, ఆరాధించే విఘ్నేశ్వరుడు, లక్ష్మీదేవి తదితర దేవుళ్ళ బొమ్మలను ప్రకటనల రూపంలో చూపించడం దుస్సాహసమే అవుతుంది. హిందూ మతం తరచుగా ఎన్నో అవమానాలకు గురౌతున్నది. పాశ్చాత్య దేశాలే అనుకుంటే ఆ విషసంస్కృతి భారతదేశానికి కూడా ఎగబాకింది. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి వింతపోకడలను నిరోధించాల్సిన అవసరముంది. పిచ్చి ముదిరిపోకముందే సరైన చికిత్స చేయడం మంచిది.

PDF Compressor Free Version



### మేషం
అశ్వని, భరణి, కృతిక 1 పాదము

కుటుంబంలో చిన్నచిన్న విభేదాలుండి సర్దుబాటు అవుతుంటాయి. ఆరోగ్యం తృప్తికరంగా ఉండదు. ఆర్థికలావాదేవీలు, కోర్టు వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. ఏ రకమైన అగ్రిమెంట్లు విషయంలోను తొందరపడకండి. వృత్తిపరంగా బాగుండి ఆదాయము లభించినా చిన్నచిన్న ఇబ్బందులనెదుర్కొంటారు. వ్యాపారరంగంలో వ్యాపకం పెరిగి రాబడి పెరుగుతుంది.

### వృషభం
కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

ఉద్యోగ ప్రయత్నాలలో అవకాశాలు చిన్నవి లభించగలవు. ఆర్థికాభివృద్ధికి విశ్రాంతి లేకుండా కృషి చేస్తారు. బంధువర్గంలో అనారోగ్య బాధలుంటాయి. వృత్తి వ్యాపారాలలో మంచి పెరుగుదల, ఆదాయం ఉంటుంది. అయినా అవసరాలకు ఋణాలు తీసుకొనవలసి వస్తుంది. అనుకున్న పనులను సమర్థవంతంగా జరుపుకొంటారు. వస్తు వాహన గృహారోపేర్లుంటాయి.

### మిథునం
మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

మంచి వ్యాపార అవకాశాలు చేజారిపోవచ్చును. చిన్న విషయాలపై బంధుమిత్రులతో మాటపట్టింపులుండే అవకాశం ఉన్నది. ఉద్యోగులు విధి నిర్వహణలో జాగ్రత్త పడండి. మార్పులు ప్రమోషన్లు నిలబడిపోవచ్చును. పెద్ద మొత్తాలలో ఆర్థిక లావాదేవీలకు వాయిదా వేసుకొనండి. లేదంటే సమస్యలలో చిక్కుకుంటారు. వృత్తి జీవనం చేసే వారికి రాబడి ఆశించిన రీతిలో ఉండదు.

### కర్కాటకం
పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

క్రొత్త వస్తువులు సమకూర్చుకొంటారు. బంధుమిత్ర వర్గంతో సుఖంగా గడుపుతారు. అధికారుల నుండి పనివత్తిడి పెరుగుతుంది. ఉద్యోగులకు పనిభారం, యూనియన్లతో సంబంధాలు బలపడతాయి. వ్యాపార వర్గాలు పురోభివృద్ధి, అనుభవము, ఆదాయం పెరుగుతుంది. వృత్తిపరంగా వ్యాపకం గుర్తింపు ఉంటుంది. జలుబు, అలర్జీ వంటి అనారోగ్య బాధలుంటాయి.

### సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

వృత్తివ్యాపారాలు ఊపు అందుకొని ఆదాయం పెరుగుతుంది. అదనపు ఖర్చులు కూడా పెరిగి ఋణం చేయడమో, మూలధనం ఖర్చుపెట్టడమో జరుగవచ్చును. బంధువర్గానికి సహాయమందించగలరు. చేపట్టిన పనులను సమర్థవంతంగా జరుపుతారు. పైఅధికారులకు, యజమాన్యాలకు మీ సలహాలు ఉపయోగపడి మీపై గౌరవం పెరుగుతుంది.

### కన్య
ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

ఆరోగ్యం బాగుంటుంది. మానసికంగా ఉల్లాసంగా ఉంటుంది. అదనపు ఖర్చులుండినా ఇబ్బందులురావు. క్రొత్త సంస్థలలోను, పెద్ద వ్యాపార సంస్థలలోను పెట్టుబడి భాగస్వామ్యాలు దొరుకుతాయి. ఆర్థికంగా బాగుంటుంది. క్రొత్త పథకాలు ఆలోచనలతో వ్యాపార పరిశ్రమరంగాల వారు ముందుకు దూసుకొనిపోగలరు. ఆదాయం పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది.



## రాశి - మీ వాసి

తేది. 08.02.2013 నుండి
తేది. 14.02.2013 నుండి

ఈవారము మేషంలో కేతువు, వృషభంలో గురువు, తులలో శనిరాహువులు, మకరంలో రవిశుక్రులు. 12తేది నుండి కుంభంలో రవి. కుంభంలో కుజబుధులు, ధనుర్మకర కుంభమీనరాశులలో చంద్రుడు సంచరిస్తారు.

బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

**పంచాంగము:** తేది 10 ఆదివారము తైలమావాస్య, తిరువళ్లూరు వీరరాఘవస్వామి జన్మపర్వదినము

**ముహూర్తములు :** తేది 13 బుధవారము రాత్రి 7.40 నుండి 9.46లోగా వివాహ గృహప్రవేశాలకు కన్యాలగ్నము. బుధవారం రాత్రి 4గం.ల నుండి 6 గం.లోగా మకర లగ్నమున గృహప్రవేశ వివాహములు.
తేది 14 గురువారం ఉదయం 11.06 నుండి 1.10లోగా వృషభలగ్నమున గృహారంభ, ఉపనయన, వివాహ వ్యాపారాది ముహూర్తములు రాత్రి 7.30 నుండి 9.40లోగా కన్యాలగ్నమున గృహప్రవేశ వివాహములు, రాత్రి 4 గం.ల నుండి 6గం.లలోగా మకరలగ్నమున వివాహ, గృహప్రవేశములు.

**పుష్యమాస శుక్లపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 08 | శుక్ర | త్రయోదశి | సా॥ గం.4.56వ॥ |
| తేది. 09 | శని | చతుర్దశి | సా॥ గం.2.54వ॥ |
| తేది. 10 | ఆది | అమావాస్య | ప॥ గం.1.16వ॥ |

**మాఘమాస శుక్లపక్షతిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 11 | సోమ | పాడ్యమి | ప॥ గం.11.55వ॥ |
| తేది. 12 | మంగళ | విదియ | ఉ॥ గం. 10.59వ॥ |
| తేది. 13 | బుధ | తదియ | ఉ॥ గం.10.31వ॥ |
| తేది. 14 | గురు | చతుర్థి | ఉ॥ గం.10.30వ॥ |

### తుల
చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

షేర్లు పెట్టుబడులపై ఆదాయముంటుంది. పరిశ్రమల యాజమాన్యాలు వ్యాపారవర్గాల వారు ఆర్థికంగా మెరుగుపడతారు. ఆదాయం పెరుగుతుంది. వస్త్రాభరణాలవంటి సౌకర్యాలను సమకూర్చుకొంటారు. ప్రముఖులు, ఆత్మీయుల సహకారంతో అనుకున్న పనులు శ్రమపడి సాధించుకొంటారు. వ్యాపకాలు పెరిగి టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. కొద్దిగా శ్వాసకోశ బాధలుంటాయి.

### వృశ్చికం
విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

వృత్తివ్యాపారాలలో అభివృద్ధి ఉండి ఆదాయం పెరుగుతుంది. సోదరవర్గం, బంధువర్గం నుండి శుభవార్తలు వింటారు. దైవసామాజిక సేవాకార్యాలలో ప్రముఖంగా వ్యవహరిస్తారు. వ్యవహారాలలో ఖచ్చితంగా ఉండండి, ప్రలోభాలకు లొంగవద్దు. లేకుంటే ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఇతరులకు ఆర్థికంగా సేవారూపంలో సహాయం చేస్తారు.

### ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

క్రొత్తప్రయత్నాలు, ప్రణాళికలతో వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి దిశలో సాగుతారు. అదనపు ఖర్చులున్నా ఆదాయం బాగుంటుంది. క్రొత్తగా స్థలాలు, ఇండ్లుకొనే ప్రయత్నాలు తాత్కాలికంగా ఆపండి. ఆత్మీయులను బంధువులను కలుసుకొంటారు. ఉద్యోగులకు అదనపు పనిభారం,అధికారవర్గాలతో మైత్రి బాగుంటుంది. రావలసిన బాకీలు లభించడం, కోర్టుకేసులందు అనుకూలత ఉంటుంది.

### మకరం
ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

అనుకున్న పనులు సరిగా జరగవు. ఉద్యోగులు అధికారులతో పబ్లిక్‌తో జాగ్రత్తగా వ్యవహరించండి. స్థాన మార్పులుంటాయి. ఉద్యోగార్థులకు చిన్న అవకాశాలుంటాయి. వృత్తిపరంగా ఉత్సాహం ఉండదు. వ్యాపారవర్గాలలో పురోగతి సరిగా ఉండదు. ఆదాయం అంతంత మాత్రంగా ఉంటుంది. ప్రభుత్వ అనుమతులు ఆలస్యం కాగలవు. 17వ తేదీ తరువాత కొంత మేలుగా ఉంటుంది.

### కుంభం
ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

ఉద్యోగులకు స్థానమార్పులుంటాయి. అధికారుల ననుసరించిపోతారు. స్థిరాస్తులు షేర్లు కొద్దిపాటి లాభాలనిస్తాయి. వాణిజ్య, ఆర్థిక ఒప్పందాలలో తొందరపడవద్దు. బంధువులతో సన్నిహితులతో పేచీలు వచ్చే సూచనలున్నాయి. కొన్ని విషయాలను చూసీ చూడనట్లు పట్టించుకొనకపోవడం చేయకండి. వృత్తి వ్యాపారాలలో ఆదాయం అభివృద్ధి ఫరవాలేదు.

### మీనం
పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

క్రయవిక్రయాలు సంతృప్తికరంగా సాగుతాయి. వ్యాపారవర్గాలకు ఆదాయం పెరుగుతుంది. వృత్తిపరంగా సంతృప్తికరంగా ఉండి పబ్లిక్‌తో సన్నిహితాలు ఏర్పడతాయి. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు. ఉద్యోగులకు కార్యదక్షత, అధికారుల అనుకూలత బాగుంటుంది. దూర ప్రయాణాలుంటాయి. బంధువర్గాన్ని, ప్రముఖులను కలుసుకొంటారు. సోదరవర్గానికి మంచి జరుగుతుంది.

# డిఎం అండ్ హెచ్ఓలో ప్రక్షాళన...

**అటుకులు... చిటుకులు... మారండి**



డిఎం అండ్ హెచ్ఓలో గత కొంత కాలంగా అవినీతి, అక్రమాలు, ఉద్యోగుల నిర్లక్ష్యం చోటుచేసుకున్న నేపథ్యంలో ఇన్‌ఛార్జి డిఎంహెచ్ఓ డాక్టర్ మాశిలామణి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. పరిపాలన కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన సూపరింటెండెంట్‌లను, గుమస్తాలను మార్చారు. జనరల్ సెక్షన్‌లో సూపరింటెండెంట్‌గా మధుసూదనమ్మను అకౌంట్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా, అకౌంట్ సెక్షన్ సూపరింటెండెంట్ మీరావలిని ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌కు, ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్ సూపరింటెండెండ్ రమణమ్మను జనరల్ సెక్షన్‌కు మార్చారు. అకౌంట్‌సెక్షన్‌లోని గుమస్తా చంద్రమోహన్‌రెడ్డిని ఎన్ఆర్‌హెచ్ఎం విభాగానికి, జనరల్ సెక్షన్ గుమస్తా గోపాల్‌ను ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌కు, మరో గుమస్తా కమల్‌కిరణ్‌ను నియమించారు. ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌లోని ఈటూ గుమస్తా రసూల్‌ను అకౌంట్ సెక్షన్‌లో ఏత్రీ గుమస్తాగా నియమించారు. పరిపాలనను గాడిలో పెట్టేందుకు ఈ చర్యలు చేపట్టారు.

**కిరాతకం...**

# అంధ విద్యార్థి హత్య



ఏ పాపం ఎరుగని అంధవిద్యార్థి అతికిరాతకంగా దుండగుల చేతిలో హత్యగావింపబడ్డాడు. అనంతపురంజిల్లా తాడిపత్రికి చెందిన కారసాల వెంకటనాయుడు గుంటూరుకు చెందిన చింతలచెరువు లక్ష్మీదేవి ఇరువురు అంధులు. వీరికి అంధులైన కుమారుడు శశాంక్(7), కుమార్తె హైందవి(5)లు ఉన్నారు. వీరిది ప్రేమ వివాహం. వెంకటనాయుడు తెలుగు పండిట్‌గా అనంతపురంలోను, లక్ష్మీదేవి సంగం మండలం అన్నారెడ్డిపాళెం జడ్పీ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరువురికి ఉద్యోగ విషయంలో మనస్పర్థలు వచ్చి రెండేళ్లుగా దూరంగా వుంటున్నారు.

శశాంక్ తల్లి వద్ద, హైందవి తండ్రి వద్ద వుంటున్నారు. ఈ క్రమంలో ఏమి జరిగిందో శశాంక్ నెల్లూరు మూలాపేట పోలీస్‌లైన్‌లో ఉన్న మంచినీటి బావిలో శవమై తేలాడు. దీంతో స్థానికుల సమాచారం మేరకు ఏఆర్ అదనపు ఎస్పీ ఏ.సి.నాగేశ్వరరావు నగర డిఎస్పీ పి.వెంకటనాథ్‌రెడ్డి, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒకటి, నాల్గవ నగర సిఐలు యం.శ్రీనివాసరావు, జి.రామారావు, ఆర్ఐ శ్రీనివాసరావు సంఘటన స్థలాన్ని సందర్శించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## వధువు కావలెను — పెళ్లి సంబంధాలు — వరుడు కావలెను



1. 1983 ఆగష్టు 27 జననం. ఎత్తు 5'11". చదువు బి.టెక్., యం.బి.ఏ(యు.కె). వృత్తి వ్యాపారం. ఎడ్యుకేషనల్ ఇన్స్‌టిట్యూషన్స్ ఆస్థి భాగం 10కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం కడపజిల్లా. ప్రస్తుత నివాసం చిత్తూరు జిల్లా.
2. 1987 ఫిబ్రవరి 24 జననం. ఎత్తు 5'7". చదువు యం.బి.బి.యస్.(గుంటూరు). యం.యస్.(జనరల్ సర్జన్). 3వ సం॥. ఆస్థివిలువ 15కోట్లు. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. స్వస్థలం కడపజిల్లా.
3. 1983 జనవరి 22 జననం. ఎత్తు 5'8". చదువు యం.యస్.సి. ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్(హెచ్.పి.కంపెనీ). చెన్నై. జీతం నెలకు రూ.65,000/-. ఆస్థి విలువ 2 1/2కోటి - భాగం. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. స్వస్థలం ప్రకాశంజిల్లా.
4. 1985 మార్చి 11 జననం. ఎత్తు 5'11". చదువు బి.టెక్. యం.బి.ఏ(ఫైనాన్స్). అమెరికా . ఉద్యోగం బిజినెస్ అనలిస్టు, క్రెడిట్ సూయిస్ (న్యూయార్క్). జీతం నెలకు 80,000/-. ఆస్థివిలువ 3కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం.
5. 1982 మార్చి 14 జననం. ఎత్తు 6'. చదువు బి.టెక్. ఉద్యోగం కె.యస్.ఆర్. కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ కంపెని. బెంగుళూరు. జీతం రూ.20,000/-. ఆస్థి విలువ 16లక్షలు. ఉన్నతమైన రెడ్డి కుటుంబం. స్వస్థలం ప్రకాశంజిల్లా.
6. 1983 ఏప్రిల్ 12 జననం. ఎత్తు 5'5". చదువు బి.యస్.సి(కంప్యూటర్స్). యం.బి.ఎ(శాప్). ఉద్యోగం యాక్సెంచర్ (మద్రాసు). జీతం నెలకు రూ.1లక్ష, ఆస్థివాటా 20లక్షలు. ఉన్నతమైన రెడ్డి వ్యవసాయ కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
7. 1988 మే 31 జననం. ఎత్తు 5'7". చదువు బి.ఫార్మసి(యం.ఫార్మసి). ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. ఆస్థివాటా 2 1/2 కోట్లు. స్వస్థలం చిత్తూరుజిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్.
8. 1989 జూన్9 జననం. ఎత్తు 5' చదువు బిటెక్. ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్(విప్రో టెక్నాలజీస్, హైదరాబాద్). ఆస్తి వాటా 2 1/2 కోటి. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా.
9. 1981 ఆగష్టు 7 జననం. ఎత్తు 5'4". చదువు బి.యస్.సి(కంప్యూటర్స్). యం.బి.ఏ(హెచ్ఆర్). ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. ఆస్థి వాటా 2కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
10. 1989 డిసెంబరు 2 జననం. ఎత్తు 5'3". చదువు బి.ఇ(ఆనర్స్). కంప్యూటర్స్, బిట్స్‌పిలాని (దుబాయ్). ఉద్యోగం సి.టి.యస్ (హైదరాబాద్). ఆస్థి వాటా 10కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం కడపజిల్లా ప్రస్తుత నివాసం హైదరాబాద్.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413, పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.
98480 34522
94406 39460.
పోస్ట్‌బాక్స్ నెం.4, C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ప్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version



## మూ'వీ'క్షణం





### లిప్‌లాక్ చేయులేదు

మంచు ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'గుండెల్లో గోదారి' సినిమాలో హీరో ఆది తాప్సీల మధ్య లిప్ కిస్ సీన్‌లున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా జరుగుతుంది. ఈ సీనును సెన్సార్ వారు కట్ చేశారని కూడా అంటున్నారు. ఐతే ఈ సినిమాలో తాను ఎటువంటి లిప్‌లాక్ సీన్స్ చేయలేదని ఇకముందు కూడా చేయనని హీరోయిన్ తాప్సీ అంది.



### 'జాక్‌పాట్' కొట్టేనా?

'మొగుడు' తరువాత గోపీచంద్‌కు సినిమాలు లేకుండా పోయాయి. కథల ఎంపికలో తప్పటడుగులు వేయడంతో ఆయన పరాజయాలను చవిచూడాల్సి వచ్చింది. 'ఒక్కడున్నాడు' కాంబినేషన్ మళ్లీ రిపీట్ చేస్తూ నిర్మిస్తున్న జాక్‌పాట్ (వర్కింగ్ టైటిల్) ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. తాప్సీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ సిని మాతోనన్నా గోపీచంద్ జాక్‌పాట్ కొట్టేనా!



### మలుపులు తిరుగుతున్న 'ఐటం'

సినిమాలో ఐటంసాంగ్స్ ఉంటే 'ఏ' సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్‌బోర్డు నిర్ణయించడంతో నిర్మాతల నోట్లో పచ్చి వెలకాయ పడ్డట్టయింది. అలాగే టీవీలలో సినిమాలను ప్రసారం చేసేటప్పుడు ఐటంసాంగ్ వేయకూడదని నిబంధన విధించారు. సినిమాకి 'ఏ' సర్టిఫికెట్ ఇస్తే ఏ సినిమాకైనా ఒపెనింగ్స్ దెబ్బతినే అవకాశాలున్నాయి. ఈ విషయాన్ని పరిశీలించడానికి ఫిల్మ్ ఇండస్ట్రీ సభ్యులు ఒక కొత్త కమిటీని కూడా వేసి ఐటం సమస్యను ఏవిధంగా పరిష్కరించుకోవాలనే సమస్యపై సమాలోచన చేస్తున్నారు.

### మరో 'ఇలియానా'?

దేవదాసుతో ఇలియానాను పరిచయంచేసిన వై.వి.ఎస్.చౌదరి "రేయ్" సినిమా ద్వారా సీనియర్‌నటి షబానా అజ్మీ మేనకోడలు సయామీఖేర్‌ని పరిచయం చేస్తున్నాడు. ప్రస్తుతం రామోజీఫిలిం సిటీలో షూటింగ్ జరుగుతుంది.





### వాయిదాపడ్డ 'దోపిడి'

వరుణ్‌సందేశ్, సందీప్‌కిషన్, నవీన్, రాకేష్, కీలకపాత్రలు పోషించిన 'డీ ఫర్ దోపిడి' సినిమా విడుదలను సమ్మర్‌కు వాయిదావేశారు. ఇప్పుడు కొన్ని సినిమాలు వరుసగా విడుదలవుతుండడంతో సమ్మర్‌లో ఐతే కలెక్షన్ బాగుంటాయని వాయిదావేసినట్టు తెలుస్తుంది.



## గూడూరు డివిజన్ వార్తలు

### నాటకీయ పరిణామాల మధ్య...
### విజేతగా నిలిచిన ఎల్లా శ్రీనివాసులరెడ్డి



గూడూరు 24 సొసైటీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజార్టీ లభించినా అధ్యక్ష పదవి అభ్యర్థి ఎంపికపై రెండురోజులుగా కొనసాగిన ఉత్కంఠతకు నాటకీయ పరిణామాల మధ్య ఆదివారం మధ్యాహ్నానికి తెరపడింది. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా 12వ సెగ్మెంటు నుండి విజయం సాధించిన మిట్టాత్మకూరుకు చెందిన ఎల్లా శ్రీనివాసులరెడ్డి సొసైటీ అధ్యక్షపదవి చేజిక్కించుకోగా, ఉపాధ్యక్షునిగా 13వ సెగ్మెంటు అభ్యర్థి పోటుపాలెంకు చెందిన గిద్దలూరు ముత్యాలయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం ఉదయం 9గంటల ప్రాంతంలో గూడూరు 24సొసైటీ కార్యాలయంలో ఎల్లా శ్రీనివాసులరెడ్డి అధ్యక్ష పదవి, ఉపాధ్యక్ష పదవికి గిద్దలూరు ముత్యాలమ్మ నామినేషన్లు దాఖలుచేశారు. దీనిపై పలువురు డైరెక్టర్లు తమకు అధ్యక్ష పదవి ఇవ్వాలని పట్టుబట్టగా వారికి నచ్చ చెప్పేందుకు మాజీ ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులరెడ్డి, పనబాక కృష్ణయ్య ప్రతినిధి సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎఎంసి ఛైర్మెన్ బాబురెడ్డి వై.మల్లికార్జునరెడ్డి చేసిన ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. ఒకదశలో తమకు అధ్యక్ష పదవి ఇవ్వాలని, లేకుంటే రాజీనామాలు చేస్తామని గూడూరు పట్టణానికి చెందిన మనుబోలు సురేఖ, అదే వర్గానికి చెందిన మరోవ్యక్తి రాజీనామా కాగితాలను సిద్ధం చేసుకొని ఎన్నికల అధికారికి ఇచ్చేందుకు రాగా, వారిని పనబాక కృష్ణయ్య ప్రతినిధి సుబ్రహ్మణ్యంరెడ్డి వారించి వారి రాజీనామా పత్రాలను స్వాధీనం చేసుకొని ఎన్నిక ఏకగ్రీవం అయ్యేందుకు దోహద పడ్డారు. అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులకు నామినేషన్లు వేసిన వారి దరఖాస్తులను పరిశీలించిన ఎన్నికల అధికారి దరఖాస్తులు సక్రమంగా ఉన్నాయని, ఈ పదవికి మరెవరూ పోటీ చేయక పోవడంతో కోరం లేకపోయినా వారే అధ్యక్ష, ఉపాధ్యక్షులని ప్రకటనచేశారు. దీంతో అప్పటి వరకు ఉన్న ఉత్కంఠతకు తెరపడింది. ఎల్లా శ్రీనివాసులరెడ్డి, గిద్దలూరు ముత్యాలయ్య ఎన్నికయ్యారని ప్రకటించడంతో వారివారి అభిమానులు పూలమాలలువేసి అభినందనలతో ముంచెత్తారు. కాగా, తాను రైతునైనందున ఈ పదవితో తాను రైతు పక్షపాతిగా వ్యవహరించి రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని నూతనంగా గూడూరు 24సొసైటీకి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన ఎల్లా శ్రీనివాసులరెడ్డి "లాయర్"తో అన్నారు. తనపై నమ్మకంతో సొసైటీ డైరెక్టర్లు అందరూ ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వారికి రుణపడి ఉంటానని, ఈ సొసైటీని అన్ని విధాలా ముందుకు తీసుకువెళ్లేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. అధ్యక్ష పదవికి కృషిచేసిన డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పనబాక కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులరెడ్డి, గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బాబురెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### విద్యతోనే సమాజంలో గౌరవం

#### సబ్ కలెక్టర్ నివాస్



విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీచేస్తున్న సబ్‌కలెక్టర్

విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని ప్రతిఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గూడూరు సబ్‌కలెక్టర్ జె.నివాస్ అన్నారు. ఆదివారం గూడూరు రెండవ పట్టణ పరిధిలోని బాలసదన్‌లో బిసి సంక్షేమ సంఘం, మాల మహానాడు ఆధ్వర్యంలో అరవ వెంకటమ్మ ఛారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ విద్య అవశ్యకతను గుర్తించి కష్టపడి చదివి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మరో అతిథి డిఎస్పీ టి.వి.హనుమంతరావు మాట్లాడుతూ తాను కూడా చిన్నతనంలో వసతి గృహంలో ఉండి విద్యనభ్యసించి ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. సమాజంలో గౌరవ ప్రతిష్టలు విద్యవల్లనే లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా బాలసదన్‌లోని విద్యార్థినులకు కంటి పరీక్షలను వాసన్ ఐ కేర్ సహకారంతో డాక్టర్ ఎ.రూపకళ, హిమబిందు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ట్రస్టు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీచేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు అరవ పార్వతయ్య, సబ్ కలెక్టర్ సతీమణి, బి.సి.సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య, పరిమళ వెంకటేశ్వర్లు, భాస్కర్‌గౌడ్, చల్లా రమణయ్య, దాసరి కృష్ణ, కె.లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.

### ప్రభుత్వభూములు మంజూరు చేయాలి

ప్రభుత్వ మిగులుభూములు మంజూరు చేయాలంటూ గిరిజనులు 4వ తేదీ పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి సబ్‌కలెక్టర్ జె.నివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు తమకు అందడంలేదని, అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ మిగులు భూములు పంపిణీ చేయాలని సైదాపురం మండల ఎస్టీ కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ విషయం పై పలుమార్లు సైదాపురం మండల తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించినా న్యాయం జరగలేదని, ఇప్పటికైనా స్పందించి భూమిని కేటాయించాలని వారు సబ్‌కలెక్టర్‌ను వేడుకున్నారు.

### ఘనంగా తాళమ్మ నెలపొంగళ్లు



గూడూరు గ్రామశక్తి అయిన తాళమ్మ అమ్మ వారికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నెల పొంగళ్లు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధికసంఖ్యలో ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సంయుక్త సేవాసమితి ఆధ్వర్యంలో చిల్డ్రన్‌పార్క్ కిడ్స్ ఫారెస్ట్‌ను పి.దేవసేనమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గూడూరు పట్టణంలో పిల్లలకు ఆహ్లాదకర వాతావరణంలో ఈ పార్కును ఏర్పాటుచేయడం హర్షణీయమన్నారు. దీనిని పట్టణంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమితి అధ్యక్షులు పి.అశోక్‌కుమార్, కార్యదర్శి సి.క్రాంతికుమార్, జాయింట్ సెక్రెటరీ పి.కవిత, ట్రెజరర్ పి.పంకజలత, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.



PDF Compressor Free Version



సహకరించుకుని వుంటే...

# సహకారంలో సమరమే!



కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీలలో కంటే వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో వర్గ పోరు తీవ్రంగా వుంది. దీనివల్ల నాయకులకంటే పార్టీకే ఎక్కువ నష్టం జరుగుతుందనడానికి జిల్లా సహకార ఎన్నికలే పెద్ద ఉదాహరణ.



జిల్లా వైకాపాలో ముఖ్యనాయకుల మధ్య సమన్వయం లేదు. వర్గపోరు ఎక్కువగా వుంది. ఒకరికి మరొకరు చెక్‌పెట్టాలనుకునే ప్రయత్నాలను గట్టిగా చేస్తున్నారు. కలిసి పార్టీ కోసం పనిచేద్దామన్న స్పృహ నాయకుల్లో కొరవడుతోంది. ముఖ్యంగా పార్టీలో మొదటి నుండి పనిచేస్తున్న కొందరు నాయకులకు వ్యతిరేకంగా మేకపాటి సోదరులు చేస్తున్న రాజకీయాలు పార్టీకి చేటు కలిగిస్తున్నాయి. పార్టీలో అంతర్గత కలహాల మూలంగా కనీసం బ్యాంకు ఛైర్మన్ ఉమ్మడి అభ్యర్థిని కూడా ముందుగా నిర్ణయించలేకపోయారు. అటు మేకపాటి వర్గీయులు, ఇటు కాకాణి వర్గీయులు కలిసి మాట్లాడుకుని ఉమ్మడి అభ్యర్థిని ప్రకటించివుంటే ఈ సహకార ఎన్నికలలో గెలవకపోయినా అధికారపార్టీకి చుక్కలు చూపించగలిగేవాళ్ళు. డి.వి.సత్రం మండలంలో నెల్లబల్లి సొసైటీని గెలుచుకున్న వైకాపా నాయకుడు దువ్వూరు బాలచంద్రారెడ్డి బ్యాంక్ ఛైర్మన్ అభ్యర్థిగా తాను నిలబడతానని ఎంతో ఉత్సాహంతో ముందుకొచ్చాడు. ఖర్చుకు కూడా అతను సిద్ధపడ్డాడు. కాని ప్రధాననాయకుల నుండే సహకారం కొరవడింది. వీళ్లు ముందుగానే బాలచంద్రారెడ్డిని ఛైర్మన్ అభ్యర్థిగా ప్రకటించేసి వుంటే మరికొన్ని స్థానాలు వైకాపా ఖాతాలో వుండేవి.

# మరణించినా మన గుండెల్లో ఉన్నాడు

## శేషయ్యనాయుడు సంతాపసభలో వక్తలు

నెల్లూరు టాక్స్‌బార్ అసోసియేషన్‌వారు సోమవారం సాయంత్రం నెల్లూరు టౌన్‌హాల్‌లో ఆర్వీ శేషయ్యనాయుడుకు ఘననివాళులర్పించారు. ఇన్‌కంటాక్స్ అసిస్టెంట్ కమీషనరు సుందరరాజన్ సభకు అధ్యక్షత వహించారు. అడిషనల్ కమీషనర్ రాజేంద్రకుమార్ పంపిన సంతాపసందేశాన్ని చదివి వినిపించారు. ఇన్‌కంటాక్స్ అధికారి చలపతి మాట్లాడుతూ డిపార్టుమెంటును కాని, వ్యక్తిని కాని క్షోభపెట్టని మనస్తత్వం శేషయ్య నాయుడిదని చెప్పారు. ఎవరినీ నొప్పించకుండా జాగ్రత్తగా వ్యవహరించి పనులు చక్క బెట్టుకొనే వ్యక్తి శేషయ్యనాయుడు అని చెప్పారు.

ట్యాక్స్‌బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె.వి.చలపతిరావు మాట్లాడుతూ మరణంతో వ్యక్తి గొప్పతనం బయటపడ్డట్టు శేషయ్యనాయుడు అంతిమయాత్ర జనసంద్రమైందన్నారు. ప్రముఖ ఆడిటర్ టి.శ్రీనివాసులు శేషయ్యనాయుడితో తనకుగల అనుబంధాన్ని వివరించారు. తాను ఆయన రైల్వేస్టేషన్‌లో ఉండగా ఓ వ్యక్తికి నగదును బహూకరించిన శేషయ్య ఆ వ్యక్తి ఎవ్వరో తనకు తెలియదని తదుపరి వెల్లడించారని అలా ఎవరో తెలియకపోయినా దానధర్మాలు చేస్తుంటారని, అంతటి వితరణశీలి శేషయ్యనాయుడని ఆయన గుణగణాలను ప్రస్తుతించారు. ఆడిటరు యం.చంద్రమౌళి శేషయ్యనాయుడి బయోడేటాను చదివి సభకు వినిపించారు. రాజకీయనాయకుడు కాకపోయినా, పదవులు లేకున్నా ఓ వ్యక్తి పేరిట వీధి నెలకొల్పడం, విగ్రహావిష్కరణ చేయడం ఆ వ్యక్తి గొప్పతనానికి నిదర్శనమని ఆడిటర్, కవి చిన్ని నారాయణరావు పేర్కొన్నారు. శేషయ్యనాయుడుకు అన్నకొడుకుగా జన్మించడం తన అదృష్టంగా భావిస్తున్నాని ఆడిటర్ రామకృష్ణ పేర్కొన్నారు.

ఆడిటర్లు ఆమంచర్ల శంకరనారాయణ, జాల కృష్ణరావు తదితరులు మాట్లాడారు. కార్యదర్శి చంద్రశేఖర్ సభను నిర్వహించారు. శేషయ్యనాయుడు కుమారుడు రమణ కుమార్, కవి దుగ్గిశెట్టి వెంకటరమణయ్య పాల్గొన్నారు. తొలుత ఆడిటర్ పాండురంగయ్య శేషయ్యనాయుడి చిత్రపటానికి పూలమాలవేసి కర్పూలు వెలిగించి నివాళులర్పించారు.

# కొండమలుపు... మృత్యువుకు పిలుపు

- ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పరు • ఇద్దరు మృతి, 14 మందికి తీవ్రగాయాలు

ఒక నిండు జీవితం నలిగింది. ఓ చిన్నారి బ్రతుకు చితికింది. కనురెప్పపాటులో జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి(53) బస్సు కిందపడి ప్రాణాలు వదిలింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి హాజీరా(5) కన్నుమూసింది. ఈ నెల 5న ఉదయాన్నే తమ విధులకు వెళ్ళడానికి ఉపాధ్యాయులంతా కలసి ఆత్మీయంగా పలకరించుకున్నారు. బస్సులో యోగక్షేమాలు మాట్లాడుకుంటూ సంతోషంగా ఉన్నారు. ఉదయగిరి డిపోకు చెందిన నెల్లూరు-ఉదయగిరి ఆర్టీసీ బస్సు సంగం చేరుకుని అక్కడ నుంచి బయల్దేరిన బస్సును కొండమలుపు వద్ద అతివేగంగా వచ్చిన టిప్పర్ బస్సుకు ఎదురుగా వచ్చి బస్సు మధ్యభాగంలో ఢీకొంది. దీంతో బస్సు ఒక్కసారిగా ఎడమవైపుకు బోల్తా పడింది. డోరుకు ఎదురుగా కూర్చున్న సుబ్బలక్ష్మి కిందపడిపోవడం ఈమెపై బస్సు బోల్తాపడడం రెప్పపాటులో జరిగిపోయింది. దీంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. బస్సులో ప్రయాణిస్తున్న 30మందికి గాయాలవగా అందులో 14మందికి తీవ్రగాయాలయ్యాయి. సుబ్బలక్ష్మి మృతిచెందిన సంగతి తెలుసుకున్న భర్త రుద్రప్రసాద్ (లాయర్), కుమార్తె ఇతర బంధువులు అక్కడికి చేరుకుని భోరున విలపించడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. బస్సులో టిప్పరు ఢీకొన్న చోటె సీట్లో కూర్చొని వున్న ఏఎస్‌పేట మండలం అనుమసముద్రం గ్రామానికి చెందిన సయ్యద్ యజ్దాని దంపతుల కుమార్తె హాజీరా(5) తలకు బలమైన గాయం కావడంతో నెల్లూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం కన్నుమూసింది. నెల్లూరులో శుభకార్యానికి వెళ్ళొస్తుండగా చిన్నారి హాజీరా ప్రాణాలొదలడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ప్రాంతంలో ఉన్న మలుపు ప్రమాదాలకు కేంద్రంగా మారుతుంది. అధికారులు మలుపు సూచిక బోర్డులు ఏర్పాటుచేయాల్సి వుంది.

- ఇక్కడ 64.. అక్కడ 37...

# అమెరికాలో "గణతంత్ర" సంబరం

## డా॥కోర్మపాటి శ్రీధర్‌రెడ్డి నాయకత్వంలో "I.A.N.T" వేడుక



యావత్ భారత దేశం జనవరి 26వ తేదీ 64వ గణతంత్ర వేడుకలను ఆడంబరంగా జరుపుకుంటే, అమెరికాలోని "ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్" (ఐఎఎన్‌టి) ఆధ్వర్యంలో అక్కడి భారతీయులు 37వ "భారతీయుల రాత్రి" (37వ ఇండియా నైట్) పేర ఆనంద సంబరంగా జరుపుకున్నారు. గత 37సంవత్సరాలుగా "భారతగణతంత్ర" దినోత్సవాన్ని టెక్సాస్ రాష్ట్రంలో జరుపుకోవడం ఆనవాయితీగా మార్చుకుని ప్రతి యేటా ఈ వేడుకలకు సరిక్రొత్త హంగులను చేర్చుకొంటూ ఘనంగా నిర్వహిస్తున్నారు.

ఈ యేదాది అప్పుడి వరకు అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన నెల్లూరీయుడు కోర్మపాటి శ్రీధర్‌రెడ్డి నేతృత్వంలో ఈ వేడుకలు నభూతోనభవిష్యత్‌లా నిలిచాయి. డాలస్ నగరంలోని యస్.యం.యు మాక్‌ఫార్లిన్ మెమోరియల్ ఆడిటోరియంలో దాదాపు 3000మంది భారతీయుల సమక్షంలో జరిగిన ఈ ఉత్సవాలు ముందుగా భారతీయ, అమెరికా జాతీయ గీతాలాపనతో ప్రారంభమయ్యాయి. చిన్నాపెద్ద, ముసలీ ముతకా అన్న తేడా లేకుండా అందరూ పాల్గొన్న దాదాపు 80రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో ఆడిటోరియం కళకళలాడింది.

ఈ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుని డా॥కోర్మపాటి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అప్పుడి వరకూ తనకు అండదండగా వుండి సహాయసహకారాలను అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపాడు.

ఈ రోజు ఐ.ఏ.ఎన్.టీ సొంత భవనంతో ఎంతోమంది ఉదాత్తమైన దాతల దాతృత్వంతో సేవాభావం కలిగిన సభ్యుల సారథ్యంలో, ఉత్సాహవంతమైన యువతీ యువకుల నేతృత్వంలో సమర్థవంతమైన నాయకుల పరిపాలనలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుని సాధించుకోగలిగిందని అన్నారు. శ్రేయాగోషాల్‌చే ఏర్పాటుచేసిన సంగీత కార్యక్రమం ద్వారా అర మిలియన్ డాలర్ల నగదును సంస్థ నిధిలో జమచేసుకోగలిగిందని అలాగే దాదాపు 7500మంది పాల్గొన్న ఈ కార్యక్రమం తమ ఆర్గనైజేషన్ చరిత్రలోనే చిరస్మరణీయమని చెప్పాడు.

తనకు అన్ని విధాలా సహాయసహకారాలను అందించిన డాక్టర్ శ్రీనివాస్‌గుమ్ముల, డా॥శ్రీనివాస్ పొత్తూరిలతో పాటు కమిటీ సభ్యులందరికి ధన్యవాదాలు తెలియజేశాడు.

కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన లోక్‌నాథ్‌పాత్రో నాయకత్వంలోని నూతన మరియు పాత కమిటీ ఆధ్వర్యంలో డా॥ కోర్మపాటి శ్రీధర్, శైలజ దంపతులను సత్కరించారు. శ్రీధర్‌రెడ్డి పాలనలో సంస్థ స్వర్ణయుగాన్ని చూసిందని గోల్డన్ ప్రెసిడెంట్‌గా పేరు తెచ్చుకుని భవిష్యత్ నాయకత్వానికి ఆయన ఆదర్శంగా నిలిచాడని పలువురు కొనియాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కొత్త కమిటీ తమ బాధ్యతలని స్వీకరించింది. ఖండాంతరాలు దాటి అమెరికాలోని భారతీయులకు ప్రతినిధిగా విశిష్ట సేవలందించి గుర్తింపు తెచ్చుకొని నెల్లూరుజిల్లాకే గర్వకారణంగా నిలిచిన కీ॥శే॥కోర్మపాటి గోపాల్‌రెడ్డి కుమారుడు డాక్టర్ శ్రీధర్‌కి "లాయర్" అభినందనలు.

# శ్రీసిటీని సందర్శించిన పరిశ్రమలశాఖ డైరెక్టర్



బాలకిషోర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న శ్రీసిటీ డైరెక్టర్ ముకుందరెడ్డి

రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ జి.బాలకిషోర్ సోమవారం తడలోని శ్రీసిటీని సందర్శించారు. అనంతరం బిజినెస్ సెంటర్‌లో పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమై మాట్లాడుతూ రాష్ట్రంలో 45వేల పరిశ్రమల్లో 12లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. కార్మికుల ఆరోగ్యం, భద్రత పరిశ్రమల బాధ్యతని, కార్మికులు ఆరోగ్యంగా సంరక్షితంగా పనిచేస్తున్న చోట దినదినాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు అధికసంఖ్యలో రావడంతో యజమాన్యం పాత్రను ప్రశంసించారు. రాష్ట్రంలోనే శ్రీసిటీ ఒక ప్రత్యేక ఆర్థికమండలిగా గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటి డైరెక్టర్ ముకుందరెడ్డి పాల్గొని శ్రీసిటి ప్రగతిని డైరెక్టర్‌కు వివరించారు.

వైభవంగా

# కానుకమాత తెప్పోత్సవం

నెల్లూరులోని కపాడిపాళెం పునీత కానుకమాత తెప్పోత్సవం 2వతేదీ వైభవంగా జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. సాయంత్రం కానుకమాతను తెప్పలో కొలువుతీర్చి ప్రత్యేకంగా అలంకరించారు. క్రైస్తవులు ప్రార్థనలు, ప్రత్యేక డప్పు వాయిద్యాలు బాణాసంచాలతో తెప్పోత్సవం పుర వీధుల్లో నేత్ర పర్వంగా సాగింది. బిషప్ డా॥ఎండి ప్రకాశం మాట్లాడుతూ పునీత కానుకమాత తన బిడ్డను దైవసేవకు ఎలా అంకితం చేసిందో, అలాగే క్రైస్తవులంతా దైవసేవలో నిమగ్నం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు ఫాదర్ నేవీకుమార్, సహాయక గురువు జయన్న, ఫాదర్లు మార్యాన్‌క్యాంప్రిగల్ జోసెఫ్,ఆంథోనిరెడ్డి, సురేష్‌బాలరాజు, వైఎస్సార్సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు డా॥పాలుబోయిన అనిల్ కుమార్ యాదవ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# వారంలో ఒకరోజు డ్రైడే నిర్వహించాలి

## ఇన్‌చార్జ్ డిఎంహెచ్‌ఓ మాశిలామణి



సమావేశంలో ప్రసంగిస్తున్న డా॥ మాశిలామణి

నెల్లూరుజిల్లా వైద్యారోగ్యశాఖ డా॥ మాశిలామణి 4వతేదీ ఉపకేంద్రాల అధికారులతో సమీక్ష సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా, దోమల ఉత్పత్తికి కారణమవుతున్న ప్రాంతాలను గుర్తించి తగుచర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వారంలో ఒకరోజు తప్పనిసరిగా డ్రైడే పాటించాలని తెలిపారు. రక్త నమూనాల సేకరణ చేసి విషజ్వరాల బారినపడుతున్న రోగులను గుర్తించాలన్నారు. తదుపరి కార్యాలయంలోని మందుల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మందుల పంపిణీ గురించి ఆయన కొన్ని సూచనలు చేశారు. మందుల కొరత లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, అత్యవసర మందులను తప్పనిసరిగా అందుబాటులో వుంచుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో ప్రాంతీయ మలేరియా అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ జయసింహ, ఫార్మాసిస్ట్ సూపర్‌వైజర్ ఉపకేంద్రాల అధికారులు, ఫార్మాసిస్ట్‌లు పాల్గొన్నారు.

PDF Compressor Free Version



## సహకార సమరంలో...
# అధికార జోరు



జిల్లాలో సహకార సమరం ముగిసింది. ఫలితాలు కూడా వెలువడ్డాయి. ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఎంత వ్యతిరేకత వున్నా చేతిలో అధికారం వుంటే ఏదైనా చేయొచ్చని అధికారపార్టీ నేతలు నిరూపించారు. అధికారం అండతో ఓటర్ల చేర్పుల్లో చాకచక్యంగా వ్యవహరించి అత్యధిక సొసైటీలను చేజిక్కించుకోవడమే కాకుండా రెండు ప్రధానప్రతిపక్షాలను దరిదాపుల్లో లేకుండా చేసారు. వైయస్సార్సీపిని లక్ష్యంగా చేసుకుని చాలాచోట్ల కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీలు అవగాహనతో కలిసి పోటీచేసాయి. దీనివల్ల కాంగ్రెస్ బాగా లాభపడగా, తెలుగుదేశం రెండోస్థానంలో నిలిచింది.

జిల్లాలో మొత్తం 99సొసైటీలకుగాను ఆరు సొసైటీలలో స్టే కారణంగా ఎన్నికలు వాయిదా పడ్డాయి. 62సొసైటీలలో కాంగ్రెస్ అభ్యర్థులు, మరో 10సొసైటీలలో కాంగ్రెస్ మద్దతుదారులు ఛైర్మన్‌లుగా ఎన్నికయ్యారు. 20సొసైటీలను తెలుగుదేశం మద్దతుదారులు చేజిక్కించుకోగా 9 సొసైటీలను మాత్రమే వైయస్సార్‌కాంగ్రెస్ వర్గీయులు చేజిక్కించుకోగలిగారు. 4సంఘాలలో అన్ని పార్టీల వారు ఏకాభిప్రాయంతో ఛైర్మన్‌లను ఎంపిక చేయగా, ఒక సొసైటీని సీపీఎం గెలుచుకుంది. ఒక సొసైటీ ఇండిపెండెంట్‌కు దక్కింది.

ఇక నియోజకవర్గాల వారీగా చూస్తే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆత్మకూరు నియోజకవర్గంలో వున్న 10సొసైటీలు కాంగ్రెస్ ఖాతాలో జమపడ్డాయి. మేకపాటి సోదరులు, కొమ్మి లక్ష్మయ్య, బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి వంటి కొమ్ములు తిరిగిన నాయకులు ఇక్కడ వున్నా వైయస్సార్సీపీకి ఒక్క సొసైటీ కూడా రాలేదు. వైయస్సార్సీపి ముఖ్యనేత మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉదయగిరి నియోజకవర్గంలో ఒక సొసైటీ ఎన్నిక వాయిదా పడగా వైయస్సార్సీకి రెండు సొసైటీలు మాత్రమే దక్కాయి. కాంగ్రెస్, తెలుగుదేశంల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ బలంగా కుదరడంతో కాంగ్రెస్ ఐదు సొసైటీలను, తెలుగుదేశం నాలుగు సొసైటీలను గెలుచుకున్నాయి. బీద మస్తాన్‌రావు ఎమ్మెల్యేగా వున్న కావలి నియోజకవర్గంలో మొత్తం 11సొసైటీలకుగాను కాంగ్రెస్ 8సొసైటీలను, తెలుగుదేశం 3సొసైటీలను గెలుచుకున్నాయి. వైయస్సార్సీపీకి ఒక్క సొసైటీ దక్కలేదు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కోవూరులో మాత్రం వైయస్సార్సీపీ కొంత పరువు కాపాడుకుంది. మొత్తం 14సొసైటీలకుగాను వైయస్సార్సీపీకి నాలుగు దక్కాయి. కాంగ్రెస్‌కు 8, సీపీఎంకు ఒకటి దక్కగా ఒక సొసైటీ ఎన్నిక వాయిదా పడింది. తెలుగుదేశంకు ఒక్కటీ రాలేదు.

ఆనం వివేకానందరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరురూరల్‌లోని 6సొసైటీలలో నాలుగు కాంగ్రెస్, ఒకటి తెలుగుదేశం, ఒకటి వైయస్సార్సీపీ గెలుచుకున్నాయి. ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలోని 7సొసైటీలలో తెలుగుదేశం ఆధిక్యం ప్రదర్శించింది. ఆ పార్టీకి 4సొసైటీలు దక్కగా కాంగ్రెస్‌కు ఒకటి వచ్చింది. రెండు సొసైటీల ఎన్నికలు వాయిదాపడ్డాయి. మాజీమంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మికి ప్రతిష్టాత్మకంగా మారిన వెంకటగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ సత్తా చాటి 13సొసైటీలను గెలుచుకుంది. తెలుగుదేశం 5 సొసైటీలను సొంతంచేసుకుంది. గూడూరు నియోజకవర్గంలో 12సొసైటీలుండగా రెండు సొసైటీలకు ఎన్నికలు వాయిదా పడ్డాయి. 6సొసైటీలలో కాంగ్రెస్ మద్దతుదారులు, 3సొసైటీలలో దేశం మద్దతుదారులు, ఒక సొసైటీలో స్వతంత్రులు గెలుపొందారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో 9సొసైటీలకుగాను 6సొసైటీలలో కాంగ్రెస్, 2సొసైటీలలో తెలుగుదేశం, ఒక సొసైటీలో వైయస్సార్సీ గెలిచింది.

ఈ సహకార ఎన్నికలలో ఓట్ల చేర్పు దగ్గర నుండి పోలింగ్ దాకా అధికారపార్టీ ముద్ర స్పష్టంగా కనిపించింది. 2006లో జరిగిన సహకార ఎన్నికలలోకంటే 10 సొసైటీలను అదనంగా గెలుచుకోవడంతో కాంగ్రెస్ నాయకులు, ముఖ్యంగా మంత్రి ఆనం హైదరాబాద్‌లో తన ఆధిపత్యాన్ని చాటుకోగలిగారు.

# ఇది అన్నదాతల విజయం
### - మంత్రి ఆనం



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి ఆనం

రాష్ట్రంలో రైతులంతా కాంగ్రెస్‌పార్టీ వెంటే ఉన్నారనడానికి సహకార సంఘం ఎన్నికల ఫలితాలే పెద్ద ఉదాహరణ అని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. 5వ తేదీ నెల్లూరులోని తన ఇంట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ పట్ల రైతులకున్న ప్రేమాభిమానాలకు ఈ ఎన్నికలు అద్దంపడుతున్నాయి. తమకు మేలు చేసింది, చేయగలిగింది కూడా కాంగ్రెస్ పార్టీయే అని వారు నమ్మబట్టే జిల్లాలోని మొత్తం 99సొసైటీలకుగాను 66స్థానాలలో కాంగ్రెస్ గెలిచింది. మరో పది స్థానాలలో కాంగ్రెస్ మద్దతుదారులు గెలిచారు. ప్రతిపక్ష పార్టీలు సోదిలో కూడా లేకుండా పోయాయి. మా పార్టీలో వర్గాలు లేవు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ అభ్యర్థిని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు నిర్ణయిస్తారు. 18వ తేదీన డీసీసీబీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, డైరెక్టర్‌లు, డీసీఎంఎస్ కార్యవర్గ ఎంపిక వుంటుంది. ఏప్రిల్, మేనెలలో పంచాయితీ, మున్సిపల్ ఎన్నికలను నిర్వహిస్తాము. వాటిలోనూ కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని మంత్రి చెప్పారు. సహకార ఎన్నికలలో ప్రతిపక్షాలు హద్దుమీరి ప్రవర్తించాయి. ఈమధ్యనే పుట్టిన ప్రాంతీయపార్టీ(వైయస్సార్సీ) నాయకులైతే ఎన్నికల అధికారుల మీద దాడులు చేసారు. ఆత్మకూరు నియోజకవర్గంలో సొసైటీ అధ్యక్షునిగా పనిచేసిన ఓ నాయకుడు అధికారుల నుండి రికార్డులు లాక్కుని పారిపోయాడు. వీళ్లు ఎన్ని అరాచకాలకు దిగినా రైతులు కాంగ్రెస్ వెంటే నడిచారు. కాంగ్రెస్ మద్దతుదారులుగా నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో శాసనసభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి, మాజీశాసనసభ్యులు సి.వి.శేషారెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేపూరు దేవకుమార్‌రెడ్డి, నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం



సింహపురి స్వర్ణకారుల సంఘం మరియు ఎన్.యం.డి ఛారిటీస్ ఆధ్వర్యంలో గురువారం నెల్లూరులోని ఎన్.యం.డి. ఛారిటబుల్‌ట్రస్ట్ నందు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. నారాయణ ఆసుపత్రి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సింహపురి స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు ఎస్.కె.రియాజ్, హఫీజ్, ఉమర్, ఉస్మాన్, షాన్‌వాజ్, జహీర్, ఖలీద్, ట్రస్ట్ ఛైర్మన్ నిజాముద్దీన్ పాల్గొన్నారు.

### మాగుంటలే అవుట్‌లో మురళీకృష్ణ 70 మరోశాఖ
# "నిర్వాణ"



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నెల్లూరు నగరంలో "ఢిల్లీ", "కొత్త ఢిల్లీ" తరహాలో న్యూ నెల్లూరుగా మాగుంటలే అవుట్, గోమతినగర్, ఇస్కాన్‌సిటీ, కెబిఆర్ నగర వంటి ప్రాంతాలు మినీబైపాస్ నుండి మేజర్ బైపాస్ దాకా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ ప్రాంతంలో పలు వ్యాపారసంస్థలు తమ బ్రాంచీలను ప్రారంభించడానికి ఆసక్తి కనపరుస్తున్నాయి. ఇప్పటికే "మాడరన్ ఎరా" పేరుతో మాడరన్ స్టోర్స్ కూడా మాగుంటలే అవుట్‌లో తమ శాఖను ప్రారంభించింది. ఇక వరుసబెట్టి భోజనాలయాలు ఒక్కొక్కటీగా మాగుంట లే అవుట్‌లో రాబోతున్నాయి.

గత 4 దశాబ్దాలుగా నెల్లూరీయుల జిహ్వాన్ని కాసి వడపోసిన మురళీకృష్ణ గోపాలయ్య సారధ్యంలో మరో శాఖ "నిర్వాణ మల్టీక్యూసైన్ రెస్టారెంట్" పేరుతో నెల్లూరు మాగుంట లే అవుట్ మైయిన్‌రోడ్‌లో రాబోతుంది.

కమ్మని కొబ్బరి పచ్చడికి, ఘుమఘుమలాడే చికెన్ బిరియానికి ప్రసిద్ధిగాంచిన హోటల్ మురళీకృష్ణ 70, వ్యవస్థాపకుడు గ్రోసు గోపాలయ్య మనుమడు (సుబ్బారావు కుమారుడు) చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో "నిర్వాణ" నేటి కాలానికి అనుగుణంగా అత్యాధునిక హంగులతో అలంకరించుకుంటోంది. భోజనప్రియులు సేవలకోసం ఫిబ్రవరి 3వ వారం నుండే అందుబాటులోకి రానుంది. రుచి, శుచి, శుభ్రతతో పాటు డైనింగ్ హాల్, సర్వీస్, కిచెన్ అన్ని వినూత్నంగా అతిథులు మెచ్చే రీతిలో అందరికీ నచ్చే స్థాయిలో ఏర్పాటు చేస్తున్నారు.

మాగుంటలే అవుట్ మెయిన్ రోడ్డులోని "మోర్" సూపర్ మార్కెట్ మిద్దెపైన మొదటి అంతస్థులో ఈ 'నిర్వాణ' ప్రారంభం కాబోతుంది.

# 'సెలబ్రేషన్స్ వెజ్‌టిఫిన్స్'

నెల్లూరు మాగుంటలేఅవుట్ నందు అనతికాలంలోనే విశేష పేరు సంపాదించుకున్న "సెలబ్రేషన్స్ మల్టీక్యూసైన్ రెస్టారెంట్" నిర్వాహకుల ఆధ్వర్యంలో వారి హోటల్‌కి ఎదురుగా "సెలబ్రేషన్స్ టిఫిన్స్" ప్రారంభంకానుంది. గతంలో "జెనిసిస్" కేఫ్ వున్న భవనంలో ఈ "టిఫిన్స్" విభాగాన్ని సెలబ్రేషన్స్ యాజమాన్యం ప్రారంభించబోతుంది.

పెద్ద పెద్ద నగరాలలో అందించే విధంగా "లైవ్" దోశ కౌంటర్‌తో పాటు టిఫిన్స్‌లో పలు శాఖాహార వెరైటీలను ఉపాహారప్రియులకు అందించడానికి సెలబ్రేషన్స్ వారు ప్లాన్ చేస్తున్నారు. మాగుంట లే అవుట్‌లో మంచి భోజన సముదాయాన్ని ప్రారంభించి "ఫారెస్ట్" ద్వారా చిన్నా, పెద్దా తేడాలేకుండా అందరిని ఆకర్షిస్తున్న సెలబ్రేషన్స్ టీమ్ "టిఫిన్స్" విభాగానికి పైఅంతస్తులో గెస్ట్‌రూములను కూడా ప్రారంభిస్తున్నారు. మంచి వసతి సౌకర్యంతో పాటు ఇటు టిఫిన్లు అటు భోజనం అందించి నెల్లూరుకు వచ్చే అతిథులను తమ ఆతిథ్యంతో ముగ్ధులను చేయబోతున్నారు. ఫిబ్రవరి 3వ వారం నుండే వీరి "టిఫిన్స్"తో నెల్లూరీయులు సెలబ్రేట్ చేసుకోబోతున్నారు. మొత్తానికి మాగుంట లే అవుట్ మెయిన్‌రోడ్డు మంచి ఆతిథ్య కేంద్రంగా మారబోతుంది.


# డిఇఓకు లోకాయుక్త నోటీసులు

నెల్లూరు విద్యాశాఖాధికారి మువ్వా రామలింగంకు లోకాయుక్త నోటీసులు జారీచేసింది. గతంలో కర్నూలుజిల్లాలో డిఇఓగా పనిచేసి బదిలీపై నెల్లూరు వచ్చిన రామలింగం తనకు పోస్టింగ్ ఇవ్వకుండా 20నెలలపాటు వేధించారని, ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయుల హక్కులను కాలరాశాడని జిల్లాకు చెందిన సెకంటరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు సాయిబాబా లోకాయుక్త ఛైర్మన్ జస్టిస్ సుభాషణ్‌రెడ్డికి నవంబర్‌లో అప్పీల్‌చేశారు. ఈ మేరకు మార్చి నెల 19 హాజరు కావాలని లోకాయుక్త నోటీసులు జారీచేసింది.




అమ్మ ఫర్నిచర్ వారి
అమ్మ ఫర్నిచర్‌మాల్
మినీబైపాస్‌రోడ్డు, నెల్లూరు.
ప్రపంచస్థాయి మోడల్స్
ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్

సత్యంజీ
సింహపురి సిటి
అందమైన గ్రీన్ పార్క్
మెయిన్ రోడ్డు, ముత్తుకూరు రోడ్డు, నెల్లూరు.



డ్యూప్లెక్స్ హౌస్
ప్రారంభం ధర 39 లక్షలు
మొదటి ఇద్దరికి 5 లక్షల విలువ గల ప్లాటు గిఫ్ట్‌గా ఇవ్వబడును.
ఈ హౌస్ పూర్తి అయిన తరువాత ఖచ్చితమైన ధర 49 లక్షలు



డబుల్ బెడ్ రూం హౌస్
ప్రారంభం ధర 34 లక్షలు
మొదటి ఇద్దరికి 5 లక్షల విలువ గల ప్లాటు గిఫ్ట్‌గా ఇవ్వబడును.
ఈ హౌస్ పూర్తి అయిన తరువాత ఖచ్చితమైన ధర 44 లక్షలు

R.R., S.Tv., Gem Channels
శుక్రవారం 7.30 P.M.
శనివారం 10.30 A.M.
7.30 P.M.
ఆదివారం 10.30 A.M.

బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
9133 222 558
0861-2318286, 2341183
08622272555


Edited, Published, Printed & owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY**, Executive Editor-**G.SREENIVASULU REDDY**.